


www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 14 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 229 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



## వికారాబాద్ ఘటనపై
# ప్రభుత్వం సీరియస్

కుట్రలు చేసిన బిఆర్ఎస్‌ను వదిలేది లేదు

ఎవరున్నా కఠినంగా శిక్షించి తీరుతాం

దాడులతో రాష్ట్రాన్ని అప్రతిష్ట చేసే యత్నం

దాడిని కెసిఆర్ ఎందుకు ఖండించడం లేదు

దాడులు చేస్తే మిన్నకుంటామనుకుంటే మూర్ఖత్వమే

రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బిఆర్ఎస్‌కు ఇష్టం లేదు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమాలు రావాల్సిందే

వేర్వేరుగా ఘాటుగా హెచ్చరించిన భట్టి,కోమటిరెడ్డి, పొంగులేటి





వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసింది. బిఆర్ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రులు హెచ్చరించారు. ఇప్పటికే ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు హెచ్చరికలు చేశారు. తాజాగా డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటిలు ఘాటుగా స్పందించారు. వేర్వేరుగా మాట్లాడుతూ బిఆర్ఎస్ కుట్రలను ఛేదిస్తామని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయించింది బీఆర్ఎస్సేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిని బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదని, పదేండ్లుగా సీఎంగా పనిచేసిన కేసీఆర్ దీనిపై మాట్లాడరేంటని భట్టి నిలదీశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదని చెప్పారు.

## జమ్ముకశ్మీర్ పెరుగుతున్న
# ఉగ్ర కార్యకలాపాలు

స్థానికుల నుంచి సహకారం అందుతుందని సైనికుల అంచనా

భద్రత కట్టుదిట్టం చేసిన అధికారులు



**జమ్ముకశ్మీర్, నవంబర్ 13:** జమ్మూ కశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నది. సరిహద్దుల్లోకి చొరబడడం మాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కొని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థానికంగా తక్కువ మంది మాత్రమే సహకారం అందిస్తున్నట్లుగా సైన్యం వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో 79 మంది పీర్ పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు, 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా. పీర్ పంజాల్‌కు దక్షిణాన 40 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా.. ఆరుగురు స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. సమాచారం మేరకు.. ప్రస్తుత సంవత్సరంలో

## దేశంలో ఇక బుల్డోజర్
# న్యాయం చెల్లదు

జడ్జీలా వ్యవహరించే అధికారం లేదు

ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది

నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా

రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం

చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ

ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు

సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...



**న్యూఢిల్లీ,నవంబర్13:** బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ పక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం

## పట్నం నరేందర్‌రెడ్డికి
# 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్,నవంబర్13:** భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం అతనికి ఈనెల 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. లగచర్ల ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసుల.. బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడితో పాటు మరో ముగ్గురు ఉన్నారు.

## జార్ఖండ్‌లో తొలిదశ
# ఎన్నికలు పూర్తి



## కాళోజీకి సీఎం
# రేవంత్ నివాళి



## ఇక ప్రాంతీయ భాషల్లోనూ
# వైద్యవిద్య

దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు

పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం

దర్భంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ

పాట్నా,నవంబర్13: త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటు లోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రయత్నాలు ప్రారంభించామని అన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యలుకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత పెరుగుతుందని అన్నారు.



# వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

దాడి చేస్తే ఊరుకుంటామని అనుకుంటే మూర్ఖత్వమే అని అన్నారు. ఎవ్వరున్నా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని, అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించారని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, భూమి కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని భట్టి చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధితోనే రూరల్ ఏరియా అభివృద్ధి చెందుతుందని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే భూసేకరణ కీలకమని ఆయన తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తే తప్ప ప్రపంచంతో పోటీ పడలేమని భట్టి స్పష్టం చేశారు. కొడంగల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ప్లాన్ చేస్తున్నామని, రూరల్ ఏరియాకు అభివృద్ధిని విస్తరింపజేస్తామని ఆయన వివరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తాము ప్రజల పక్షాన పోరాడామని, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ తరహాలో వ్యవహరించలేదని బీఆర్ఎస్ తీరుపై భట్టి మండిపడ్డారు. ఉద్యమంలో కూడా అమాయకులను రెచ్చగొట్టా రని, మీ కోసం అమాయక ప్రజలు బలి కావాలా అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. దాడి ఘటనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై దాడి చేయడం అమానుషమని, అధికారం కోల్పోవడంతో ఫ్రస్టేషన్ లో బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారితో పాటు దాడికి ప్రోత్సహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను, పాల్గొన్న వారిని విడిచిపెట్టమని.. అందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో
మాట్లాడుతూ.. కలెక్టర్, అధికారులపై దాడికి పాల్పడిన వారు కేటీఆర్‌తో ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయవచ్చని సూచించిన మంత్రి.. కలెక్టర్, అధికారులపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఇక ఫోన్ ట్యాపింగ్‌లో ఉన్నవాళ్లు జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే.. వారు ఎక్కడ దాక్కున్న రప్పించి జైలుకు పంపిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ పత్తి కొనుగోళ్లపై నెలకొన్న సందిగ్ధంపై నోరు మెదపడం లేదని.. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ కనీసం పత్తికి మద్దతు ధర గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. నోరు తెరిస్తే మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటామని మాట్లాడుతున్నారు తప్ప రైతుల గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొందరు రైస్ మిల్లర్ల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. రైతులను ఇబ్బందులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని.. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. వారం రోజులల్లోగా మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే రైతులు వరి కోతలు ప్రారంభించారని.. రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నవారిని గుర్తించి.. ఆ నిందితులను మీడియా ముందు ప్రవేశ పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతుల పేరుతో కొందరు పింక్ కలర్ ముసుగు వేసుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటన వెనక ఎవరున్నారో బయటపెడతామని చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమానికి హాజరైన మంత్రి.. భూములు, ఇళ్ల సమస్యలు, హౌసింగ్ బోర్డు ఇందిరమ్మ ఇళ్ల గురించి అధికంగా దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చినట్లు మీడియాకు తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతీ పేదవారికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించామన్నారు. 24 లక్షల ఇళ్లు పేదలకు ఇస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం ఇండ్లు ఇస్తామని చెప్పారు. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం డబ్బులు ఇస్తామని ఆయన చెప్పారు. గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోనే రోల్ మోడల్‌గా కొత్త ఆర్‌వోఆర్ చట్టం తీసుకు వస్తామన్నారు. రూ.2 లక్షలకుపైగా ఉన్న రైతుల రుణమాఫీ చేయాల్సి ఉందని, డిసెంబర్ 9వ తేదీ లోపు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే పక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత పక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్
నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.

అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది.

# ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో
ప్రధానంగా ఐదు అంశాలపై మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధాన మంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు.దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హుట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటాయి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబాలు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బిహార్ లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# న్యాయానికి ధ్వజవాకులుగా నిలవండి

### ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో జమాఅతె ఇస్లామీహింద్ ఇజ్తెమా

### సభా ప్రాంగణానికి వెళ్లే 5 రహదారుల గేట్లకు

### ఐదుగురు జమాఅత్ నాయకుల పేర్లు :అబ్దుల్ జబ్బార్ సిద్దీఖీ

**హైదరాబాద్/ చార్మినార్/ నవంబర్.13/అక్షరం న్యూస్**

వాదియే హుదా అంటే చుట్టూ ఎత్తైన కొండలు.. పచ్చని చెట్లు.. ప్రకృతి సిద్ధమైన ఆహ్లాదకరమైన వాతావరణానికి కేరాఫ్ అడ్రస్.. చార్మినార్ కు సుమారు 10కి.మీ. దూరంలో ఉన్న వాదియే హుదా ప్రాంతం జమాఅతె ఇస్లామీహింద్ అఖిల భారత సభ్యుల ఇజ్తెమాకోసం సిద్ధమవుతోందని , నాజిమే ఇజ్తెమా జమాతే ఇస్లామీ హింద్ సెంట్రల్ మజ్లిస్ షూరా సభ్యుడు అబ్దుల్ జబ్బార్ సిద్దీఖీ వివరించారు. జమాఅతె ఇస్లామీహింద్ కార్యకర్తలు ఏర్పాట్లలో బిజీ బిజీగా ఉన్నారని,
దేశ నలుమూలల నుంచి తరలిరానున్న వేలాది మంది జమాఅతె ఇస్లామీహింద్ సభ్యులకు మూడు రోజుల పాటు మంచి ఆతిథ్యమిచ్చేందుకు సమావేశ ప్రాంగణాన్ని అన్ని ఏర్పాట్లతో సిద్ధం చేస్తున్నారని, నవంబర్ 15 నుండి 17 వరకు హైదరాబాద్‌లోని హుదా జరగున్న ఈ మహా ఇజ్తెమాకు ఎన్నో ప్రత్యేకతలున్నాయి. 1981లో జరిగిన చారిత్రాత్మక అఖిల భారత ఇజ్తెమా కారణంగా వాదియే హుదా మైదానం దేశవ్యాప్త ఖ్యాతిని పొందిందని,
'న్యాయానికి ధ్వజవాకులుగా నిలవండి' అనే ప్రధాన ఇతివృత్తంతో జరిగే ఈ ఇజ్తెమాలో పాల్గొనేందుకు తొలిసారిగా తొమ్మిది వేల మంది కొత్త సభ్యులు తరలివస్తున్నారని, ఇజ్తెమా లక్ష్యాలు, సన్నాహాల గురించి, నాజిమే ఇజ్తెమా జమాతే ఇస్లామీ హింద్ సెంట్రల్ మజ్లిస్ షూరా సభ్యుడు జనాబ్ అబ్దుల్ జబ్బార్ సిద్దిఖీ వివరించారు. ఏ ఉద్యమ విజయానికైనా కార్యకర్తల మధ్య సంబంధాలు పటిష్టంగా ఉండాలి. ఐక్యత బలంగా ఉండాలి. అప్పుడే ఉద్యమ లక్ష్యాలు నెరవేరడానికి ప్రేరణ లభిస్తుంది. అని ఇజ్తెమా ఉద్దేశాలను జబ్బార్ సిద్దీఖీ వివరించారు. ఆయన ఇజ్తెమా సన్నాహాల గురించి చెప్పిన వివషయాలు ఆయన మాటల్లోనే...అల్హమ్దులిల్లాహ్ ఇజ్తెమా ను జయప్రదం చేసేందుకు యాభై శాఖలు ఏర్పాటు చేసి శక్తివంచన లేకుండా రాత్రింబవళ్లు పనిచేస్తున్నామని, మీటింగ్ హాల్‌ను అన్ని సౌకర్యాలతో నిర్మించామని, జర్మన్ టెంట్‌తో కూడిన విశాలమైన ఆడిటోరియం సిద్ధం చేశామని, జమాఅతె ఇస్లామీహింద్ ఉద్యమ కార్యకలాపాలను కళ్లకు కట్టేలా వివరించే ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని వివరించారు. నమాజుల కోసం ప్రత్యేక హాలు, బస చేసేందుకు నివాసాలు, క్యాంటీన్ల పనులు జరుగుతున్నాయని, అత్యున్నత ప్రమాణాల ఏర్పాట్ల కోసం నీటి సరఫరా, విద్యుత్, పురపాలక శాఖ తదితర వివిధ ప్రభుత్వ సంస్థల సహకారం తీసుకుంటున్నామని, ఇజ్తెమా భద్రతను రాచకొండ డీసీపీ పర్యవేక్షిస్తున్నారని, ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు ఇజ్తెమా ఏర్పాట్లను అడిగి తెలుసుకుంటున్నారని, నాణ్యత విషయంలో రాజీ పడకుండా అత్యంత తక్కువ ఖర్చుతో అత్యుత్తమ సౌకర్యాలను అందించడమే మా ప్రయత్నమని, సభాస్థలం ఏర్పాటు, అలంకరణలో నవీనత, సౌందర్య అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నాము. సమావేశ ప్రాంగణంలో ఆధ్యాత్మిక సౌందర్యాన్ని పెంపొందించేందుకు సభా స్థలం చుట్టూ ఉన్న బండ రాళ్లపై ఖురాన్ వాక్యాలతో తీర్చిదిద్దుతున్నాము. వాదియే హుదా ప్రకృతిని సద్వినియోగం చేసుకుంటూ ఎత్తైన ప్రదేశంలో కృత్రిమ జలపాతం నిర్మించాము. ఇది రాత్రిపూట ప్రత్యేకంగా చూడదగినదిగా ఉంటుంది. సభా ప్రాంగణానికి వెళ్లే 5 రహదారుల గేట్లకు ఐదుగురు జమాఅత్ నాయకుల పేర్లను పెట్టాము. జమాతే ఇస్లామీ హింద్ మాజీ నాయకులు మౌలానా అబుల్ లైస్ నద్వీ, మౌలానా ముహమ్మద్ యూసుఫ్, మౌలానా సిరాజ్- ఉల్- హసన్, మౌలానా అబ్దుల్ హక్ అన్సారీ మరియు మౌలానా సయ్యద్ జలాలుద్దీన్ ఒమరీ. ఈ ఇజ్తెమా ప్రధాన ధ్యేయం ఉపదేశాలు, ప్రసంగాలు చేయడం, వినడానికే పరిమితం కాదు. జమాఅతె సభ్యుల మధ్య పరస్పర పరిచయం, పరస్పర అనుభవాలను పంచుకోవడానికి ఈ ఇజ్తెమా వీలు కల్పిస్తుంది. సామూహికతను పటిష్టపరచడమూ ఈ ఇజ్తెమా లక్ష్యాలలో ఒకటిగా మేం భావిస్తున్నాము.




## జార్ఖండ్‌లో తొలిదశ ఎన్నికలు పూర్తి

రాంచీ,నవంబర్13: జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తొలిదశ పోలింగ్ ప్రశాంతంగా సాగింతోంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 59.28 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఇసి సమాచారం ప్రకారం.. సరాయికేలా-ఖర్సావాలో అత్యధికంగా 66.38 శాతం పోలింగ్‌తో ముందంజలో ఉండగా, లోహర్‌దాగా, సిమ్‌దేగా నియోజకవర్గాలు వరుసగా 65.99శాతం, 64.31శాతాలలో రెండవ స్థానంలో కొనసాగుతున్నాయి. రాంచీలో అత్యల్పంగా 53శాతం ఓటింగ్ నమోదైనట్లు ఇసి పేర్కొంది.
÷రిలిదశలో ప్రముఖ క్రికెట్ ప్లేయర్ ఎం.ఎస్.ధోనీ రాంచీలో తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. పోలింగ్ కొనసాగుతోందని, డ్రోన్లతో భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 46.25 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రకటించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన భార్య కల్పనా సోరెన్‌లు రాంచీలో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు జార్ఖండ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని హేమంత్ సోరెన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గుమ్లా నియోజకవర్గం 52.11 శాతం పోలింగ్‌తో ముందంజలో కొనసాగుతుండగా, లోహర్‌దాగా, ఖుంటిలు వరుసగా 51.53 శాతం, 51.37 శాతం పోలింగ్‌తో రెండవ స్థానంలో కొనసాగుతున్నట్లు ఇసి తెలిపింది. రాష్ట్ర రాజధాని రాంచీలో మధ్యాహ్నం సమయానికి అత్యల్పంగా 40.98శాతం పోలింగ్ మాత్రమే నమోదైందని పేర్కొంది. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ సీట్లలో 43 స్థానాలకు నేడు తొలిదశలో ఓటింగ్ కొనసాగుతోంది. మరో 38 స్థానాలకు నవంబర్ 20న రెండవ దశలో పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్‌కు అనుమతించారు. కొన్ని బూత్‌ల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది. భద్రత కోసం 200కుపైగా కంపెనీల భద్రత దళాలను మోహరించారు. బుధవారం దేశవ్యాప్తంగా మరో 31 అసెంబ్లీ స్థానాలు, కేరళలో వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిది, రాజస్థాన్‌లో ఏడు, పశ్చిమ బెంగాల్‌లో ఆరు, అస్సాంలో ఐదు, బీహార్, పంజాబ్‌ల్లో నాలుగేసి స్థానాలు, కర్ణాటకలో మూడు, కేరళ, మధ్యప్రదేశ్‌ల్లో రెండేసి స్థానాలకు, ఛత్తీస్‌గఢ్, గుజరాజ్, మేఘాలయలో ఒకొక్క స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు.

## జమ్ముకశ్మీర్ పెరుగుతున్న ఉగ్ర కార్యకలాపాలు

ఇప్పటివరకు 25 ఉగ్రవాద ఘటనలు రికార్డయ్యాయి. ఈ ఘటనల్లో 24 మంది జవాన్లు అమరులయ్యారు. గతేడాది ఈ సంఖ్య 27గా ఉన్నది.
ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతమవగా.. ఇందులో ఇంటీరియర్‌లో 45 మంది.. నియంత్రణ రేఖ వద్ద 16 మంది మరణించారు. ఇందులో 21 మంది పాక్ ఉగ్రవాదులు ఉన్నారు. ఇక నార్తర్న్ కమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ వైట్ నైట్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదుల కోసం ఆపరేషన్ ముమ్మరం చేయాలని భద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం సైన్యం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తూ వస్తోన్నది. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని నార్తర్న్ కమాండ్ చీఫ్ ఆర్మీని కోరినట్లు ఆర్మీ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. ఆదివారం కిష్త్వార్‌లోని కేష్వాన్ అడవుల్లో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జేసీఓ రాకేశ్‌కుమార్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. అలాగే, మరో ముగ్గురు సైనికులు గాయపడ్డారు.

## కాళోజీకి సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,నవంబర్13: కాళోజి నారాయణరావు వర్ధంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాళోజీని స్మరించుకున్నారు. ఇదిలావుంటే అసెంబ్లీలో కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు కాళోజి నారాయణ రావు అన్నారు.తెలంగాణ వాడుక భాషలో రచనలు చేసి సాహిత్య రంగంలో విశేష కృషి చేశారన్నారు.తెలంగాణ భాషను,యాసను ఆదరించాలని చెప్పిన ఆయన కవితలు ఇప్పుడు మనకు ఆదర్శంగా మారాయన్నారు.పుట్టుక నీది,చావు నీది బ్రతుకంతా దేశానిదని చెప్పిన గొప్ప మహనీయుడు కాళోజి గారు అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తెలిపారు.

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

హైదరాబాద్,నవంబర్: ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ÷ర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## క్రీడలలో జాతీయస్థాయి అర్హత సాధించిన దమ్మపేట మండల గురుకుల విద్యార్థినులు..





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / నవంబర్ 13 / అక్షరం న్యూస్ :-
జిల్లాస్థాయిలో ఇటీవల జరిగినటువంటి ఆటల పోటీలలో దమ్మపేట మండలానికి చెందిన గురుకుల విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక ఆటను కనపరిచి జాతీయస్థాయిలో అర్హత సాధించడం పట్ల మండల ప్రజలు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. దమ్మపేట మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు జాతీయస్థాయి క్రీడలలో బంగారు పతకం సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. శారద, సాహెూ ఉపాధ్యాయులు, మరియు విద్యార్థినీ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన మహా బూబనగర్ జిల్లా దువ్వాడ గ్రామంలో జరిగిన ఎస్ జి ఎఫ్ క్రీడలలో రాష్ట్రస్థాయి రెజిల్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి దమ్మపేట మండలం లోనే కాక రాష్ట్రస్థాయిలో గురుకుల ఆశ్రమ పాఠశాలలకు పేరు ప్రఖ్యాతులు సాధించిన గీతా హర్షిని పట్ల ఆమె సంతోషం వ్యక్తం తీశారు. అంతేకాకుండా సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో జరిగిన వాలీబాల్ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన తమ పాఠశాల విద్యార్థినిలను ప్రధానోపాధ్యాయురాలు, మరియు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజులలో దమ్మపేట మండల కీర్తి ప్రతిష్టలు అంతర్జాతీయ స్థాయిలో నిలవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి వెంకన్న, పి ఈ టి నాగమణి పాల్గొన్నారు

# పిల్లలకు భోజనం పెట్టలేని దుస్థితిలో కేంద్ర రాష్ట ప్రభుత్వాలు

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 13 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పాఠశాలలో పనిచేయుచున్న మధ్యాహ్న భోజన సమస్యపై రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చిన కార్మికులను పట్టించుకోవడంలేదని విద్యార్థులకు సరైన సమయంలో డబ్బులు చెల్లిస్తే చక్కని ఆహారం అందజేయడానికి వీలు ఉంటుంది ఏ ప్రభుత్వం వచ్చినా ఆరు నెలలకు ఒకసారి 9 నెలలకు ఒకసారి కోడిగుడ్ల పైసలు అయితే సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంచుకుంటూ కార్మికులను అనేక ఇబ్బందుల పాలు చేస్తుంది మధ్యాహ్న భోజన కార్మికులు ఎప్పుడు ఆరు నెలలకు సంవత్సరానికి మెస్ బిల్లులు కానీ జీతం కానీ కోడిగుడ్ల బిల్లులు ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తే చేస్తామని టెండర్ లాంటి పద్ధతిలో పని చేయలేదు ఈ పథకం ప్రారంభించినప్పుడు నెలకు మూడు రోజుల ముందే మూడు రోజుల ముందు బిల్లులు ఇస్తే మధ్యాహ్న భోజనానికి సంబంధించిన సరుకులు కొనుగోలు చేసుకుని నిర్వహణ చేసినారు అని ఇప్పుడు ఆరు నెలలు సంవత్సరానికి ఒకసారి బిల్లులు అరకుర బిల్లులు చెల్లిస్తే ఈ పథకం ఎలా నడుస్తుంది బిల్లును చెల్లించకుంటే ఎంఈఓ కార్యాలయాల ల ముందు ధర్నా డీఈఓల ముందు ధర్నా శాసనసభ్యులకు వినతి పత్రాలు పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు ఇచ్చుకుంటూ బడుగు బలహీన వర్గాలైన కార్మికులు ప్రభుత్వ చుట్టూ ప్రభుత్వ నాయకుల చుట్టూ ప్రభుత్వ కార్యాలయాలు చెట్టు తిరిగి భోజనం అందించడం అధికారుల చేత మాటలు పడడం మధ్యాహ్న భోజన కార్మికుల అవసరమా అవసరమా అప్పు సప్పు తెచ్చి మధ్యాహ్న భోజనం అందించే బదులు కార్మికులు భోజనాన్ని నిలిపి వేసి మొత్తం బిల్లులు చెల్లించిన చెల్లించిన తెల్లారి మధ్యాహ్న భోజనాన్ని అందిస్తే సరిపోతుంది కదా ఇది ప్రతి మధ్యాహ్న భోజన కార్మికురాలు కార్మికులు గుర్తించాల్సిన అంశం మూడువేల గౌరవ వేతనం తీసుకుంటూ ఒక్కొక్క పాఠశాలలో 50 నుండి దాదాపు 500 మందికి భోజనం అందించే మధ్యాహ్న భోజన కార్మికులు ఇతర ఏ కార్మిక వర్గంలో దేశంలో కానీ రాష్ట్రంలో కానీ ప్రపంచంలో కానీ ఎక్కడ లేరు పెట్టిన పెట్టుబడి గౌరవ వేతనం కోసం ధర్నాలు రాస్తారోకోలు చేసే దుస్థితి మధ్యాహ్న భోజన కార్మిక వర్గానికి అవసరమా ప్రభుత్వాలకు పిల్లలకు భోజనం పెట్టలేని దుస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉంటే ఈ పథకం నిర్వహించలేము అని నిలిపివేయండి కార్మికులకు ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేయకూడదు 22 సంవత్సరాలుగా కార్మికుల చేత వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఢిల్లీలో లాగా స్కీం వర్కర్లకి కనీస వేతనం 18000 లా నుండి 21 వేలుగా ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది అలా జీతాలు ప్రకటించి బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అనిపించుకోవాలి అప్పుడే ప్రభుత్వాలు నిలబడతాయి ఈ హక్కుల సాధనకు మధ్యాహ్న భోజనం కార్మికులు 20 సంవత్సరాలుగా చేయని పోరాటాలు లేవు బడుగు బలహీన వర్గాల పిల్లలకు భోజనం పెట్టడానికి బిల్లులు చెల్లించలేని ప్రభుత్వాన్ని చూస్తే రోడ్లపై పోరాటాలు చేయాలంటే కార్మిక నాయకుడిగా సిగ్గనిపిస్తుంది సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం వచ్చినా పాఠశాలలో వంట పాత్రలు గ్యాస్ ఇస్తామని రాస్కపోవడం తప్ప ఇప్పటివరకు ఏ పాఠశాలకు ఒక వంట పాత్ర అందించింది లేదు ధరలు ఆకాశానికి అంటుతున్నప్పటికీ చార్జీలు పెంచకుండా రంగురంగుల మెనూల ప్రకటించుకుంటూ ప్రభుత్వం అందిస్తుందని చెప్పుకుంటూ మెనూలకే అంకితం అవుతుంది ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి కోడిగుడ్డు బిల్లులు దాదాపు 8 నెలలు రావాలి 9 10 తరగతిలో బిల్లులు ఆరు నెలలు రావాలి కోడిగుడ్డు రేటు మార్కెట్లో ఏడు రూపాయలు ఉంటే ప్రభుత్వం ?5 ఇస్తోంది కార్మికులను అధికారులు బెదిరిస్తూ రెండు పెట్టండి మూడు రాస్తాం లేకుంటే తొలగిస్తాం అని బెదిరింపులకు పాల్పడి కార్మికుల చేత పిల్లలకు అందిస్తున్నారు ఇదెక్కడి న్యాయం ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్కెట్లు రేటు ఇవ్వలేనప్పుడు కార్మికులను ఇబ్బంది పెట్టడం ఎందుకు ఎలక్షన్ సమయంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేసుకున్న శాసనసభ్యులు అలాగే మన ముఖ్యమంత్రి గారు ఎనుముల రేవంత్ రెడ్డి గారు కూడా స్వయాన ఆయన నోటితోనే మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్ ఏవైతే ఉన్నాయో ఇవి న్యాయపరమైనవి మేము అధికారంలోకి వస్తే సీఎం గారి అల్పాహారం ఏంటి మధ్యాహ్న భోజన కార్మికుల జీతభత్యాలు ఏంటి మెస్ బిల్లులు పరిస్థితి ఏంటి చూచి కచ్చితంగా 10000 రూపాయలను గౌరవేతరం అందించి అన్ని సమస్యలు తీర్చి మధ్యాహ్న భోజనాన్ని బలోపేతం చేస్తాం అని పలికిన ముఖ్యమంత్రి గారు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఊసు కూడా ఎత్తడం లేదు సమస్యలు డిసెంబర్ 31 వరకు పరిష్కరించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు




# హుస్నాబాద్ లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహం ఏర్పాటు చేయాలి

**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్ 13(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ పట్టణంలో భారత మాజీ ప్రధానమంత్రి క్రీ.శే. అటల్ బిహారీ వాజపేయి విగ్రహం ఏర్పాటు చేయాలని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్, చైర్మన్ కి అటల్ బిహారీ వాజపేయి అభిమాన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అభిమాన సంఘం సభ్యులు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ప్రధాన చౌరస్తాలు, ప్రధాన కూడలిల సుందరికరణ చేస్తున్న నేపథ్యంలో హుస్నాబాద్ పట్టణంలో అనువైన చోట లేదా ప్రధాన చౌరస్తాలో భారత రత్న, భారత మాజీ ప్రధానమంత్రి క్రీ.శే.అటాల్ బీహారీ వాజ్ పాయ్ విగ్రహానికి గాను స్థలంతో పాటు విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.అటాల్ బీహారీ వాజ్ పాయ్ మొదట 1996లో 13 రోజుల పాటు, తర్వాత 13 నెలల పాటు 1998 నుండి 1999 వరకు, తరువాత 1999 నుండి 2004 వరకు పూర్తి కాలం భారతదేశ ప్రధానమంత్రిగా పనిచేశాడు. అతను ఐదు దశాబ్దాలకు పైగా భారత పార్లమెంటు సభ్యుడు , లోక్‌సభ, దిగువ సభకు మరియు రెండుసార్లు ఎగువ సభ అయిన రాజ్యసభకు పదిసార్లు ఎన్నికయ్యారు. ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో, 1998లో పోఖ్రాన్-%××% అణుపరీక్షలను నిర్వహించారు. వాజ్‌పేయి పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నించారు. పాకిస్థాన్‌తో 1999 కార్గిల్ యుద్ధం జరిగితే సైనికుల ధైర్య సాహసాలు, ప్రాణ త్యాగం వల్ల, అటాల్ బీహారీ వాజ్ పాయ్ ప్రోత్సాహంతో కార్గిల్ యుద్ధంలో భారతదేశం విజయం సాధించింది. భారత దేశానికి వాజ్ పాయ్ చేసిన సేవలకు గాను 1992లో పద్మవిభూషణ్ లభించింది. ఇది భారత ప్రభుత్వంచే భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2014లో వాజ్‌పేయి జన్మదినమైన డిసెంబర్ 25 రోజును సుపరిపాలన దినంగా ప్రకటించింది. 2015లో, అప్పటి భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీచే భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం - భారతరత్నను ఆయనకు సత్కరించారు. ఇలాంటి మహానుభావుని చరిత్రను, అనుభవాలను, ఆలోచనలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం, గౌరవించాల్సిన, బాధ్యత మనపైన ఉంది. కావున హుస్నాబాద్ పట్టణంలో అనువైన చోట లేదా ప్రధాన చౌరస్తాలో విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం సభ్యులు గాదాసు రాంప్రసాద్, వరియోగుల అనంతస్వామి, పోలోజు రాజేందర్ చారీ, అశాడపు శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గ్రూప్- 3 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి**
**నవంబర్ 17న రెండు సెషన్స్,**
**18న ఉదయం గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ**
**గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన టి.జి.ఎస్.పీ.ఎస్.సి చైర్మన్**

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -13 అక్షరం న్యూస్**

గ్రూప్ 3 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షా ఏర్పాట్లు, సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,లి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు చైర్మన్ సూచించారు. గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల వివరాలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి స్ట్రాంగ్ రూమ్ లో స్టోర్ చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని చైర్మన్ సూచించారు.పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని చైర్మన్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు రాకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి 3 నుంచి 4 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని చైర్మన్ సూచించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు వీలుగా జాయింట్ రూట్ అధికారులను నియమించాలని,
ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారులు గానీ నియమించాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సంబంధించిన అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# టీకా కరణ ప్రధాన లక్ష్యం చిన్నారుల్లో 12 ప్రాణాంతక వ్యాధులను నివారించడం.

**చిన్నారులకు సంపూర్ణ టీకా కరణ మన లక్ష్యం.**

**డాక్టర్ కె.వి స్వరాజ్య లక్ష్మి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి.**

**నాగర్ కర్నూల్ నవంబర్ 14 ( అక్షరం న్యూస్ )**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా జిల్లాలోని వైద్యాధికారులకు మరియు పర్యవేక్షణ సిబ్బందికి ఒక రోజు టీకాకరణ పై వర్క్ షాప్ జిల్లా కలెక్టర్ భవన సమావేశ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ వైద్య సిబ్బంది గర్భవతులను నమోదు చేసుకున్న వెంటనే ధనుర్వాత టీకాను,పుట్టిన చిన్నారి నుంచి 16 సంవత్సరాల వయసు వరకు 12 ప్రాణాంతక వ్యాధులు రాకుండా 100% టీకా కరుణ లక్ష్యాన్ని సాధించాలన్నారు.ఈ టీకాలను ప్రతి తండా,గ్రామములో,పట్టణంలోని వార్డులలో ముందస్తు ప్రణాళిక ప్రకారము నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏ.ఎన్.ఏం లు,ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది టీకా కరణ కార్యక్రమం నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.జిల్లా టీకా కరణ అధికారి డాక్టర్ కె. రవికుమార్ నాయక్ మాట్లాడుతూ వ్యాక్సిన్ లను భద్రపరచడం,కోల్డ్ చైన్ మెయింటైన్ చేయడం,జాతీయ ఇమ్యునైజేషన్ షెడ్యూల్, టీకా కరుణ వల్ల కలిగే దుష్పరిమానాలను ఏ విధంగా నివారించాలి,ఏ విధంగా అరికట్టాలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వివరించారు.
ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ అజహర్ మాట్లాడుతూ సమాజంలో ఏమైనా అనుమానిత పోలియో,తట్టు,రూబెల్లా, కోరింత దగ్గు,కంఠసర్పి, ధనుర్వాతము తదితర వ్యాధులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ,15 సంవత్సరాల చిన్నారుల్లో ఏమైనా అనుమానిత లక్షణాలు కనిపించిన వెంటనే జిల్లా టీకాకరణ అధికారికి వెంటనే తెలియజేయాలని సూచించారు.ఈనెల12నుండి 28ఫిబ్రవరి 2025 సాన్స్ క్యాంపెయిన్ నిర్వహించాలని,దీన్ని ప్రధాన ఉద్దేశం చిన్నారుల లో న్యూమోనియా నివారించడానికి,ప్రజలకు న్యూమోనియా లక్షణాలు, చికిత్స,నివారణ మార్గాలు తదితర విషయాలపై అవగాహన కలిగించి సమాజంలో న్యూమోనియా లేకుండా, ఎవరు కూడా న్యూ మోనియా తో ఎవరు బాధపడకుండా ఉండాలని ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు.మహిళా ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరినీ పరీక్షించి అవసరమైతే చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి పంపించి చికిత్స చేయించాలన్నారు, అందుకే న్యూమోనియా నివారణకు ముందస్తుగా పిల్లలందరికీ పి.సి.వి టీకా మూడు మోతాదులు ఇప్పించాలన్నారు.జన్మించిన చిన్నారులకు 6 వారాలకు,14 వారాలకు,9 నెలలు నిండిన తర్వాత 3 మోతాదులు ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ఎం. వెంకట దాస్, డాక్టర్ తారా సింగ్, డాక్టర్ కృష్ణమోహన్, జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్యాధికారులు పర్యవేక్షక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ ఈసం కోటన్నకు విప్లవ జోహార్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల నవంబర్ 13 (అక్షరం న్యూస్)**



గుండాల మండలం సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మాజీ దళకమండర్, దేవలగూడెం గ్రామ కమిటీ సభ్యులు కామ్రేడ్ ఈసం కోటన్నకు ఆదివారం సాయంత్రం బ్రెయిన్ స్ట్రోక్ రావడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వఆస్పత్రికి తరలించారు. కొత్తగూడెం ఆస్పత్రికి న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, చేరుకొని (సురక్ష ప్రైవేట్ )ఆసుపత్రి కి తరలించారులి. అప్పటికే కామ్రేడ్ కోటన్న ఆరోగ్యం బాగా దెబ్బతింది. స్కానింగ్ తీస్తేమెదనరాలు చిట్లిపోయినాయి, మెదడులో రక్తం గడ్డ కట్టి బాగాతిన్నది. ఈ రిపోర్ట్స్ ను వివిధ న్యూరో సర్జన్ డాక్టర్లకు చూపించినప్పటికీ ఫలితం లేదని తేల్చారు. బ్రెయిన్ స్ట్రోక్తో మరణించిన ఈసం కోటన్నకు విప్లవ జోహార్లు. అమరహై ఈసం కోటన్నజోహార్లు ఈసం కోటన్నకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీగుండాల మండల కమిటీ ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

**- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**
**- జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ మాల**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 13 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ సహకార శాఖ అధికారి శ్రీ మాల బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. పిఎసిఎస్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, సీఈవో మదన్మోహన్ కొమ్ము సుధాకర్, ఎక్స్ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనుల పరిశీలన

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-రాఘవపూర్ -కన్నాల వద్ద పట్టాలు తప్పిన గూడ్స్ రైలు**
**-ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్**







**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -13 అక్షరం న్యూస్**

జిల్లాలోని రాఘవపూర్ కన్నాల వద్ద జరుగుతున్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పరిశీలించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రాఘవపూర్ కన్నాల రైల్వే ట్రాక్ వద్ద పట్టాలు తప్పిన గూడ్స్ రైలు ఘటనాస్థలానికి చేరుకొని అక్కడ జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. మంగళవారం రాత్రి 8.30 గంటలకు రాఘవపూర్ కన్నాల రైల్వే ట్రాక్ వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పి ప్రమాదం జరిగిందని, ఈ సమాచారం అందుకున్న కలెక్టర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని బుధవారం తెల్లారుజామున వరకు ఉండి పోలీసు సిబ్బంది తో కలసి అవసరమైన చర్యలు చేపట్టారు. సింగరేణి సంస్థతో మాట్లాడి ఘటన స్థలానికి వెంటనే భారీ క్రేన్లు తీసుకుని వచ్చి పట్టాలు తప్పిన గూడ్స్ రైలును క్లియర్ చేసే పనులు ప్రారంభించారు. బుధవారం ఉదయం మళ్లీ ఘటన స్థలానికి వెళ్ళిన కలెక్టర్ అక్కడ జరుగుతున్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులను ట్రాక్ పై ట్రాలి పై వెళ్లి పరిశీలించి, త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రైల్వే జీఎంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 14న పెద్దపల్లి దిశ సమావేశం

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.రవీందర్**

**పెద్దపల్లి ప్రతినిధి, లనవంబర్ -13 అక్షరం న్యూస్**



నవంబర్ 14న మధ్యాహ్నం రెండు గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనికి సమావేశ మందిరంలో పెద్దపల్లి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చైర్మన్గా జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశం నవంబర్ 14న జరుగుతుందని , ఇందులో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాల్గొంటారని , ఇట్టి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయుచున్న పథకాల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, దానికి సంబంధించిన సమాచారంతో సంబంధిత అధికారులు విధిగా ఈ సమావేశానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ .




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 13 నవంబర్/ అక్షరం న్యూస్ :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ %-% 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. నవంబర్ 17, 18 తేదీలలో జరిగే పరీక్షలకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 39 కేంద్రాలలో 13478 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపర్డెంట్లు 39 మంది, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 39, ఫ్లయింగ్ స్క్వాడ్ 12,అభ్యర్థులను గుర్తించుటకు గాను 148 మంది అధికారులు, రూట్ ఆఫీసర్లు 12, అబ్జర్వర్లు 40 మంది వీరు కాక స్టేట్ నుండి కూడా అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతీ కేంద్రంలో సి.సి.కెమరాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. అన్ని కేంద్రాలను పోలీసు అధికారులు ముందస్తుగా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. కేంద్రానికి ప్రహారీ గోడ లేనట్లయితే అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటుతో పాటు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు.అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించే ముందు వారిని క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని, మగ, ఆడ అభ్యర్థులను విడివిడిగా తనిఖీ చేయాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో సి.సి.కెమెరాలు, ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ టీమ్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఇన్విజిలేటర్లను నియమించుకోవాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు సమయానుకూలంగా పరీక్షకు ముందు, పరీక్ష అనంతరం ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ సెంటర్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఏ.ఎన్.ఎం. లను నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. అభ్యర్థులు టిజిపిఎస్సి పోర్టల్ నుండి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. అలాగే కేంద్రాల్లో ఎలాంటి పోస్టర్లు, హోర్డింగ్స్, ప్రచార సామాగ్రి లను తొలగించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల నిర్వహణ సమయంలో మూసివేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష హాలులోకి ఎవరిని కూడా సెల్ ఫోన్ అనుమతించబోమని, కేవలం చీఫ్ సూపరింటెండెంట్ లకు మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులను పరీక్ష కేంద్రల్లోకి అనుమతించకూడదని తెలిపారు.అభ్యర్థులు పరీక్ష సమయానికి అర గంట ముందే హాజరు కావాలని, సెల్ ఫోన్, క్యాలికులేటర్, ఎలక్ట్రానిక్ గూడ్స్, గాడ్జెస్ లను, ఎలాంటివి పరీక్ష హాలులోకి అనుమతించబోమని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలను సాఫీగా ఎలాంటి మాల్ ప్రాక్టీసు కు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు.సమీక్ష సమావేశం అనంతరం పరీక్షల నిర్వహణకు విధులు నిర్వర్తించే అధికారులకు, అబ్జర్వర్లకు పరీక్షా సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్ హరికృష్ణ, జిల్లా అధికారులు, చీఫ్ సూపర్డెంట్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, అబ్జర్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుంపెన గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 13 నవంబర్ /అక్షరం న్యూస్/**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని గుంపెన గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు .అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులుదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్, చంద్రుగొండ ఎస్సై స్వప్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఐ.ఎన్.టి.యు.సి.

### జే.వి.ఆర్ సి.హెచ్.పి గేట్ మీటింగ్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మాట్లాడుతున్న త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్.

### పలు సమస్యలపై యాజమాన్యానికి వినతిపత్రం.



**ఖమ్మం జిల్లా/ సత్తుపల్లి/13 నవంబర్/ అక్షరం న్యూస్:**

స్థానిక సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి జే.వి.ఆర్ సి.హెచ్.పి మైన్ లో ఐఎన్టీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కొత్తగూడెం రీజియన్ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొన్నారు. నాయకులు త్యాగరాజన్ , రజాక్ మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొత్తగూడెం ఏరియా గెలుపుకు సహకరించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడు కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యంతో ప్రతి సమస్యపై చర్చిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ కార్మికుల పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళు న్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో గత ఆర్థిక సంవత్సరం సంబంధించిన లాభాల వాటా 33 % ఇప్పించడం జరిగిందని , అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సుదీర్ఘకాలంగా ఉద్యోగుల పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని మాట్లాడారు. ముఖ్యంగా ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సైలో బంకర్ లో లిఫ్ట్ , క్యాంటీన్ ఆధునికరణ , డస్ట్ అలవెన్స్ , స్పెషల్ ఇన్సెంటివ్ , ఓపెన్ స్టేజి ఇతర మౌలిక సదుపాయాలు వెంటనే సమకూర్చాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ఎల్లప్పుడూ సంస్థ పరిరక్షణ , కార్మికుల సంక్షేమం , కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో , నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన్నే పోరాడుతుందని తెలియజేశారు.అనంతరం జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్ తో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. డి.జి.ఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు గౌస్ , బట్టి విక్రమార్క , తీగల క్రాంతి కుమార్ , సీతారామరాజు , రిషి కుమార్ , పిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నవీన్ , లక్ష్మీ ప్రసాద్, కాలే మధు, అశోక్, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి,రమేష్ , చంద్రశేఖర్ , ఆడపు రవి , రవీందర్ , కోరి మోహన్లాల్ , జాను , సందీప్ , నాగయ్య , ఎర్రబల్లి ఈశ్వర్ , బొంతు శ్రీనివాస్ , షరీన్ , దామోదర్ , చంద్రగిరి మోహన్ , అశోక్ , భవాని శంకర్ , చలపతి , లక్ష్మణరావు , కృష్ణ , కళ్యాణ్ , శ్రీహరి , ఉపేందర్ , చార్లెస్ , అశోక్ , జనగం శ్రీనివాస్ , శ్రీనివాస్ , ప్రకాష్ , అర్జున్ , కళ్యాణ్ , లక్ష్మణ్ సింగ్ , శ్రీనివాస్ , కుమార్ , జగన్నాథ రావు రవి కిరణ్, కుంపటి రవి, , నాగేందర్ , నగేష్ , ఇతర ముఖ్య నాయకులు , మరియు డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం





**కొడకండ్ల,నవంబర్13(అక్షరం న్యూస్):**

కొడకండ్ల మండల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం బుధవారం రోజున పద్మశాలి భవనంలో జరుగగా ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టు కొమ్మలని,గ్రామాల్లో సోషల్ మీడియా కో ఆర్డినేటర్లను ప్రోత్సహించాలని,ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలకు దీటైన జవాబు చెప్పాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులందరినీ మనమందరం గెలిపించుకుందామని కొత్త,పాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కులగణన సర్వేకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు,మండల పార్టీ సీనియర్ నాయకులు,పట్టణ నాయకులు,యూత్ నాయకులు, మహిళా నాయకులు,సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐఐటీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినికి న్యాయం చేయాలి

### విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి
### విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
### ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 13 అక్షరం న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ నిర్మల్ బాసర ఐఐటి లో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని పరామర్శకు వెళితే విద్యార్థినికి న్యాయం చేయకుండా న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులను అక్కడున్నా యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని మరియు సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణ రహితంగా దాడి చేయడం ఎంతో బాధకరం ఇలానే గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోతే ఇలానే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయించారు ఇలా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రాణాలు వారానికి ఒకటి పోయినా కనీసం పట్టించుకోకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు ప్రభుత్వం బాసర ట్రిపుల్ ఐటీ లో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యతవహించి విద్యార్థిని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు అలాగే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే బాసర ట్రిపుల్ఐటీ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ జోనల్ ఇంచార్జ్ దినేష్ నాయకులు అరవింద్ గణేష్ వినయ్ విక్రాంత్ సాయి అరవింద బన్నీ తదితరులు పాల్గొన్నారు

## గంజాయి పట్టివేత.



**కోహెడ /సిద్దిపేట నవంబర్ 13(అక్షరం న్యూస్ )**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోనిసి. సీ పల్లె (చెంచేల్ చెర్వు పల్లె) గ్రామంలో తేది 12/11/2024 రోజున హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్సై రూప ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో నారోజు గణేష్ చారి అను వ్యక్తి వద్ద (830) గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని,ముద్దాయిని అదుపులోకి తీసుకుని హుస్నాబాద్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా అతన్ని రిమాండ్ కు ఆదేశించిన అనంతరం కరీంనగర్ జిల్లా జైలుకు తరలించామని హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సీఐ పవన్ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఎవరైనా గుడుంబా, గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు సరఫరా చేసినా, అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహిళలు స్వశక్తిపై ఆధారపడాలి

### -సేవా అధ్యక్షురాలు అలివేణి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 13 అక్షరం న్యూస్:**

మహిళలు స్వశక్తి పై ఆధార పడాలని ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు,జీఎం సతీమణి నరేంద్ర అలివేణి సుధాకర్ రావు అన్నారు బుధవారం కాలనీ మార్కెట్ లో మేకప్ ఆర్టిస్ట్ బుద్ధుల శోభారాణి- రవీందర్ కు చెందిన మనీషా బ్యూటీ పార్లర్ ను ఆమె ప్రారంభించారు. ప్రతి మహిళ ఇతరులపై ఆధారపడకుండా, తనకు తోచిన విద్య ద్వారా ఆర్థికంగా ఆ కుటుంబం బలోపేతానికి సహకారిగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉన్నారన్నారు. ప్రస్తుతం మహిళలు చిన్న ఉద్యోగం నుండి అంతరిక్షంలో విమానం నడిపే స్థాయి నుండి దేశ రక్షణలో సైనికులుగా పనిచేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. సమాజంలో మహిళలంటే ఒక గౌరవం ఉందని సముచిత స్థానం ఉందని ఆమె అన్నారు. ప్రస్తుత జీవన విధానంలో ఖర్చులు తీవ్రంగా పెరుగుతున్నాయని, ఈ క్రమంలో మహిళలు ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు పల్లె ప్రతిమ పీవీరావు,అల్లం పద్మా తిరుపతి, కొప్పుల గణపతి,తీగల సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి, రొడ్డ బాపు, సేవా సెక్రటరీ కే. మల్లీశ్వరి, స్థానిక నాయకులు బుద్దుల తిరుపతి యాదవ్, డాక్టర్ బొద్దుల జగన్,సూదుల ఐలయ్య, చిందం రమేష్, చింతం కిరణ్, తన్నీరు.ప్రదీప్,కలవేనా ఓదెలు,అనుసురి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ లాల్ నెహ్రూ జయంతిని జయప్రదం చేయండి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షర న్యూస్ నవంబర్ 13.**

నేడు జిల్లా కేంద్రంలో జరుగన్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని నెహ్రు సెంటర్లో గల భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేటి ఉదయం 10 గంటలకు నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు వార్డు కౌన్సిలర్లు %జా% సెల్ , ఎస్టీ సెల్ , బీసీ, మైనారిటీ సెల్ నాయకులు , మహిళ వింగ్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కూడా పాల్గొని ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మహబూబాబాద్ శాసనసభ్యులు లిడా,, భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరికా బలరాం నాయక్ పాల్గొనున్నారని. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## టాస్క్ ఫోర్స్ అధికారులను కలిసిన మదర్ తెరిసా బృందం

**పెద్దపల్లి రూరల్ నవంబర్ 13 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన టాస్క్ రీజినల్ సెంటర్ లో రీజినల్ డైరెక్టర్ గంగాధర్, టాస్క్ జిల్లా కోర్డినేటర్ డాక్టర్ కౌసల్య సింగ్ మరియు ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్మెంట్ అండ్ ట్రైనింగ్ ఇన్చార్జ్ కె.వెంకటేశ్వర్లు మరియు కళాశాల టాస్క్ ఇన్చార్జి డాక్టర్ ఊట్ల శ్రీధర్ కలిశారు. రానున్న రోజులలో పిల్లల ఉజ్జల భవిష్యత్తుకు, ఉద్యోగ కల్పనకు తమ వంతు కృషి చేయాలని కోరారు. అలాగే తాము చేయబట్టబోయే ప్రతి కార్యక్రమంలో మదర్ తెరిసా కళాశాల ప్రోత్సాహం ఉంటుందని కళాశాల చేర్మెన అడవెల్లి నవీన్ కుమార్ , డైరెక్టర్ నవత డాక్టర్ టి శ్రీనివాస్ తెలిపారు.



# వీరన్న బ్రహ్మోత్సవాల నిర్వహణ హక్కులకు వేలం

## మొదటి దశలోనే పూర్తయిన టెండర్లు
## గతంలో కంటే రూ.6,69,800 పెరిగిన ఆదాయం





**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 13(అక్షరం న్యూస్):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ లో టెండర్ కు బహిరంగ వేలం నిర్వహించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్రుడి ఆలయంలో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించే జాతర నేపథ్యంలో బుధవారం వేలం పాటలు జరిగాయి. తలనీలాలు సేకరణ హక్కుకు కొలిపాక కొమురయ్య రూ.16,000, ఎండు కొబ్బరి ముక్కలు, బియ్యం, బట్టలు, చీరలు సేకరణ హక్కులకు ఎర్రం శెట్టి ఉపేందర్ రూ.2,66,000, కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు ఎర్రం శెట్టి ఉపేందర్ రూ.2,12,000, కోర మీసాలు, గుమ్మడికాయలు అమ్ముకొను హక్కు బుర్ర రంజిత్ రూ.9,02,000, ఒక సంవత్సర కాలం పాటు కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్ముకొని హక్కు కేశెట్టి సంతోష్ రూ.10,88,000, పార్కింగ్ హక్కు సిద్ధమల్ల వెంకటేష్ రూ.47,000, పుట్నాలు, పేలాలు అమ్ముకొని హక్కు కేశెట్టి సంతోష్ రూ.15,500 లకు హక్కు పొందారు. తడకలు, పందిళ్లు వేసేందుకు రెడ్డి సంపత్ రూ.60 వేలు, విద్యుత్ దీపాలంకరణకు నిరంజన్ రెడ్డి రూ.1,04,000 లకు తక్కువ కొటేషన్లు వేసి హక్కులు పొందారు. వేలం పాటలు పూర్తయిన అనంతరం ఆలయ ఈవో పి.కిషన్ రావు మాట్లాడుతూ 2024 సంవత్సరం కంటే 2025 జాతరకు పూర్తి టెండర్లు మొదటి దశలోనే పూర్తయినట్లు తెలిపారు. గత జాతర వేలం పాటలతో పోలిస్తే ఈసారి రూ.6,69,800 ఎక్కువ ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, గ్రామస్తులు పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్, గాజుల సతీష్, యాటపోలు శ్రీనివాస్, కంకల సమ్మయ్య, సిద్ధమల్ల వెంకటేష్, సమ్మయ్య, కొక్కెర కొండ రాజు, రంజిత్, ఆలయ అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, సందీప్, సిబ్బంది రవీందర్, నారాయణరావు, శ్రీధర్, రాజకుమార్, రాజేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి కాళోజీ పోరాట పటిమ స్ఫూర్తి ...

## మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)**
తెలంగాణ సంస్కృతి, సాహిత్య చరిత్రలో చిరస్మరణీయమైన కవి, రచయిత, ఉద్యమకారుడు, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్థంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆయన సేవలను స్మరించుకుంటూ బుధవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని భావితరాలకు పోరాట స్ఫూర్తిని నింపారని, తెలంగాణ ప్రజల మనసు గెలుచుకున్న మహామనిషి కాళోజీ అని, జీవితమంతా ప్రజా సంక్షేమానికే అంకితమయి, నిరంతరం తెలంగాణ సాధన కోసం తపించారన్నారు. ఆయన రచనల ద్వారా మనకు అందించిన సందేశం అనితర సాధ్యమని, ఆయన జీవితమంతా స్ఫూర్తి కలిగించేదన్నారు. కాళోజీ ప్రజల బాధలను అక్షరాల్లో ప్రతిబింబించి సామాజిక స్పృహకు నాంది పలికారని, కాళోజీ కవిత్వం, ఉద్యమ స్ఫూర్తి నేటితరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని నామ నాగేశ్వర రావు తెలిపారు. ఆయన రచనలు సామాన్య జనానికి ఆశ్రయంగా, ఉద్యమకారులకు ధైర్యంగా నిలిచాయన్నారు. ఆయన చూపించిన ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ దృక్పథం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయి అని కొనియాడారు. తెలంగాణ భాష, సంస్కృతి, ఆచారాలు కాళోజీ గారి కలంలో వెలుగొందాయిని, ప్రజాస్వామ్య లక్ష్యాల సాధన కోసం ఆయన చేసిన తపన అనిర్వచనీయమైంది. ఆయన కవిత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తూ, తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత కాళోజీదే అని నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు. కాళోజీ గారి రచనలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన సత్యం, ధైర్యం, సమానత్వం పట్ల ప్రేమ ఇవన్నీ తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టారని, వరంగల్‌లో కాళోజీ కళాకేంద్రాన్ని నిర్మించినట్లు ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన చేనేత సొసైటీ మాజీచైర్మన్ రాపోలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 13**
:ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన చింతకింది ఎల్లయ్య కుటుంబ సభ్యులను బుధవారం పద్మశాలి సంఘం రాష్ట్ర నేత,కంచన పల్లి చేనేతసొసైటీ మాజీ చైర్మన్ రాపోలు రామ్మూర్తి నేత పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి చేనేత కుటుంబంలో జన్మించిన ఎల్లయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమైన విషయమని అన్నారు మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు,కార్యక్రమంలో జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత, చింతకింది బిక్షపతి నేత, రాపోలు సురేష్ నేత .తదితరులు పాల్గొన్నారు

# రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంపీ డా. కడియం కావ్య,ఎమ్మెల్యే శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్13:**
హనుమకొండ, కనకదుర్గ కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లింగాల గణపురం మండలంలో ని జీడికల్ గ్రామంలో ఈ నెల 14 వ తేది నుండి 27వ తేదిల లో జరగనున్న శ్రీ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను భక్తులమనోభావాలకు అనుగుణంగా ఘనంగా నిర్వహించాలని కోరారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన బెల్లంకొండ ఆంజనేయులు - రాణి దంపతుల కుమారుడు బెల్లంకొండ మహేష్ కుమార్ వివాహం చందనసిరితో బుధవారం వైరాలోని కమ్మవారి కళ్యాణమండపం నందు ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో ఉన్నతమైన స్థితిలో జీవించాలని సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ యువజన నాయకులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,ఆ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు...

# ప్రభుత్వ పాఠశాలలోనెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## -బి.ఎస్.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ.




**నాగర్ కర్నూల్ /తెలకపల్లి నవంబర్ 13(అక్షరం న్యూస్**
)ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను, నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు బుధవారం బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో మండల పరిధి లోని కార్వంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పైన చిన్న చూపు చూపిస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదిలో పై కప్పు పెచ్చులు ఊడి కిందపడుతున్న ఇప్పటికీ జిల్లా విద్య అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరమని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు అంతా పేద, మధ్యతరగతి,వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులే వీరు రైతుల పిల్లలు, కూలీల పిల్లలు,రెక్క ఆడితే డొక్కాడని పెద విద్యార్థులు వసతులు కరువయ్యాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించడం ఈ ప్రభుత్వాలకు పట్టదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో చేతులు దులిపి వేసుకున్నది,కాబట్టి నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం అయిన పేద , మధ్యతరగతి విద్యార్థుల పట్ల ఆలోచించి ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కనీసం మైనర్ రిపేర్లు అయినా చేయించి విద్యార్థులకు రక్షణ కల్పించి,న్యాయం చేయాలని ఆయన అన్నారు. లేని యెడల అన్ని విద్యార్థి సంఘాలు,ప్రజాసంఘాలు కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు సాయిబాబు,నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం జాబితాలో మిస్ అయిన రైతులకు పరిహారం అందించాలి..

## వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్‌కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో విప్పలమడక, గన్నవరం రైతులు వినతి పత్రం...

**ఖమ్మం/ వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)**



ఆగస్టు 31 సెప్టెంబర్ 1 తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం జాబితాలో మిస్ అయిన రైతులకు పరిహారం అందించాలి అని వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో విప్పలమడక, గన్నవరం రైతులు వినతి పత్రం అందజేశారు, వరద నీరు తో పంటలు కోటుకు పోయిన పంట పొలాలకు పరిహారం రాలేదు అని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, విప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, రైతు సంఘం వైరా మండల అధ్యక్షులు మేడా శరబంధి, పైడిపల్లి సాంబశివరావు,రుద్రాక్షల వెంకటయ్య, కాట్రేవుల వెంకటేశ్వర్లు, రుద్రాక్షల మురళి, ఏదులపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయ కుమార్ భౌతిక కాయానికి నివాళులర్పించిన శాసనసభ్యులు భూక్యా మురళీ నాయక్



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 13**
విజయ్ కుమార్ భౌతిక గాయానికి శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.పట్టణ కేంద్రంలో ప్రాముఖ్య వ్యాపార వేత గణేష్ టెక్స్టైల్స్ యజమాని యిమ్మడి విజయ కుమార్ మృతిచెందగా బుధవారం శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ విజయ్ బౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి,భరోసా కల్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలీల్,పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వెంకన్న భౌతిక కాయానికి నివాళులర్పించిన శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళీ నాయక్



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 13.**
బాషిపంగు వెంకన్న భౌతిక కాయానికి శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాషిపంగు వెంకన్న మృతిచెందగా విషయం తెలుసుకున్న శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ వెంకన్న గృహానికి వెళ్లి భౌతిక దేహం వద్ద నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి పరామర్శించి,భరోసా కల్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి , మండల మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, గ్రామా నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెండ్లికి చేయూత..


### కనమెని చక్రధర్రెడ్డి సేవాగుణం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -13(అక్షరం న్యూస్ )**
పేదింటి ఆడబిడ్డ పెండ్లికి పార్లమెంట్ కో కన్వీనర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కనమెని చక్ర ధర్ రెడ్డి చేయూత నిచ్చారు .ముస్తాబాద్ మండల కేంద్రం కు చెందిన బొంగోని లక్ష్మీ -కనకరాజు కుమార్తె వివాహం ఇటీవల నిశ్చయమైంది నిరు పేదలైన దంపతుల ఆర్థిక పరిస్థితిపై స్థానికులు కొందరుదృష్టికి తీసుకెళ్లారు. విషయాన్ని తెలుసుకున్న కనమెని చక్ర ధర్ రెడ్డి కుటుంబంలో జరుగుతున్న వివాహానికి తన వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు.అమ్మాయి వివాహానికి క్వింటల్ బియ్యం, రూ.5000వేల రూపాయలు అందించి ఔదార్యాన్ని చాటుకు న్నారు.వాటిని పంపియడం తో యువతి తల్లి తండ్రుల కు స్థానిక నాయకుల చేతుల మీదుగా అందచేశారు. వారు చక్ర ధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఆగుల్ల రాజేశం ,దీటి నర్సింలు ,బండి శ్రీకాంత్ , షాదుల్ పాప,తోట ధర్మేందర్, సద్ది మధు ,నర్సింలు ,వేముల వెంకట్ , మచ్చ కొమురయ్య తదితరులు పాల్గొన్నారుల

## వీధికుక్కల్ని కర్రలతో కొట్టి చంపిన దుండగులు...

### కేసు నమోదు...



**అక్షరంన్యూస్, జవహర్ నగర్ :**
వీధికుక్కలను విచక్షణారహితంగా చంపకూడదని, వాటి జనాభా నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసుకున్నా చట్టపరిధిలోకి రావాలని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయం తెలిసిందే..! కానీ ఎలాంటి సోయి లేకుండా ఇష్టానుసారంగా కుక్కలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. మనుషుల్లో పెరుగుతున్న పైశాచికత్వానికి పరాకాష్ఠగా నిలిచిన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వీధికుక్కలపై కర్రలతో దాడి చేసిన దుండగులు వాటిని చిత్ర హింసలకు గురిచేసి చంపారు ముగ్గురు వ్యక్తులు పెద్ద కర్రలతో నాలుగు శునకాలను బంధించి విచక్షణారహితంగా కొట్టారు చంపారు. ఓ శునకం కడుపుతో ఉన్నాకూడా వదిలేయకుండా మరో మూడు కుక్కలను సైతం విచక్షణారహితంగా కర్రలతో కుక్కలను కొట్టారు. దీంతో కడుపుతో ఉన్న ఓ కుక్క సహ మరో మూడు కుక్కలు మృతి చెందాయి. కాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికులు చేసిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని. సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించి నిందుతులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు జవహర్ నగర్ పోలీసులు తెలిపారు.

# ఆకస్మిక పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 13**
(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పలు గ్రామాలలో ఆకస్మిక పర్యటన చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా పాలనాధికారి కోయ హర్ష మండలంలోని కొలనూరు లంబడి తండా నాంసానిపల్లి ఓదెల పొత్కపల్లి గ్రామాలలో పర్యటించిధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅదేవిధంగాఇంటింటి సర్వే వివరాలను పకడ్బందీగా సేకరించాలి అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ



మండలంలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ బి యాకన్న, ఎంపీడీవో తిరుపతి, మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఏపీఎం లతా మంగేశ్వరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వలేకనే అసత్య ప్రచారం

### మేము దానం చేసిన భూమి మాకెందుకు..-సోషల్ మీడియాలో ప్రచారంపై ఫిర్యాదు..

### -వధంతులపై కౌన్సిలర్ గాదె మాధవి ఆవేదన..



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్13 అక్షరం న్యూస్**
రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం బాధాకరమని పెద్దపల్లి మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ గాదె మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం తన నివాసంలో భర్త గాదె మోహన క్రిష్ణా రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాధవి మాట్లాడుతూ, తమకు చెందిన విలువైన 28గజాల భూమిని మరిదికి 2018లో దానంగా ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపిన ఆమె తదనంతరం తమ అవసరాల నిమిత్తం అట్టి భూమిని లీజుకు తీసుకొని ప్రతీనెల కిరాయి చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ భూమిలో వేసిన తడకల షెడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోవడంతో తమ మరిది అనుమతి తీసుకొని మరీ టీ స్టాల్ కంటెయినర్ పెట్టడానికి ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. కానీ, కొంతమంది వ్యక్తులు తనమరిది కుటుంబానికి లేనిపోని అనుమానాలు సృష్టించి తమ మద్య గొడవలు పెట్టించి, కంటెయినరును తొలగించారని తెలిపారు. తాము దానంగా ఇచ్చిన భూమిని మళ్ళీ కబ్జా చేసుకునే అవసరం తమకులేదని స్పష్టం చేశారు.
రెండు కేసుల నమోదు.. తమను రాజకీయంగా ఎదురుకోలేక సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి, చంపుతామని బెదిరింపులకు గురిచేసి, కిరాయి అగ్రిమెంటును ధిక్కరించినందుకు పెద్దపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా రెండు కేసులు నమోదు చేసినట్లు మాధవి తెలిపారు. తన మరిది గాదె చంద్రశేఖర్, మరిది మూడవ భార్య గాదె సుష్మ, మరో ముగ్గురిపై కేసు నమోదయ్యిందన్నారు. త్వరలో పరువునష్టం దావా వేయనున్నట్లు వివరించారు. తన మరిది పేరున ఉన్న ఆస్థులను తన పేరున రాయించుకున్న మరిది మూడవ భార్య సుష్మ, ఆరేళ్ళుగా తీవ్ర అనారోగ్యంతో ఉన్న తన మరిది చావుకు నన్ను బాద్యురాలిని చేసి కేసుల నుండి తప్పించుకోవాలని చూస్తున్నదని మాధవి ఆరోపించారు. గ్రామంలో ప్రజల సానుభూతి పొందడానికి తన మరిది మూడవ భార్య సుష్మ చేస్తున్న అసత్య ప్రచారాలను న్యాయపరంగా ఎదురుకొంటానని మాధవి స్పష్టం చేశారు. సుష్మ కుటుంభ సభ్యుల నుండి తమకు ప్రాణహాని పొంచి ఉందని, అనుమానస్పదంగా కొంతమంది వ్యక్తులు తమ ఇంటి పరిసరాల్లో సంచరిస్తున్నరాని ఆమె భయాందోళన వ్యక్తం చేశారు.

# నేరాల నియంత్రణకు, స్వీయ రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి -ఎస్ ఐ గణేష్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -13(అక్షరం న్యూస్ )**
నేరాల నియంత్రణకు, స్వీయ రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ముస్తాబాద్ ఎస్ ఐ చిందం గణేష్ తెలిపారు. బుధవారం ముస్తాబాద్ మండలం పోతుగల్ ఎల్లమ్మ దేవాలయం కు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పటు చేసుకున్న ఐదు సిసి కెమెరా లను సంఘ సభ్యుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని అన్నారు.ఇటీవల దేవాలయాల్లో దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా వాటిని అరికట్టేందుకు అన్ని గ్రామాల వారు ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆలయాల్లో సీసీ కెమెరాలను విరాళంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉంటే అభినందనీయం అన్నారు అనంతరం గౌడ సంఘ సభ్యులు ఎస్ ఐ ని శాలువ తో సత్కరించారు ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు .



## సీసీటీవీ ఏర్పాటుతో నేరాలు అదుపు - ఎస్సై బి నరేష్.



**నాగర్ కర్నూల్ /తెలకపల్లి నవంబర్ 13(అక్షరం న్యూస్ )**
మండల కేంద్రంలో నేరాలు అదుపు చేసేందుకు సత్వర సమాచార సేకరణకు సీసీటీవీ కెమెరాలు ఉపయోగపడతాయని స్థానిక ఎస్సై బి నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిసివి టీవీ కెమెరాలు ఏర్పాటు విషయంపై స్థానిక రక్షకబట నిలయం ప్రాంగణంలో గ్రామ పెద్దలకు, ప్రజలకు, వ్యాపారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించి నేరాలు నిరోధించడంలో పోలీసు శాఖ వారికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్3 నేరాల అదుపు పై అవగాహన అవగాహన కల్పిస్తున్న ఎస్సై బి నరేష్

# సిపిఎం పెద్దపల్లి జిల్లా 3వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ!

– మహాసభ విజయవంతానికి శ్రేయోభిలాషులు, వర్తక వ్యాపార వర్గాలు సహకరించాలని వై యాకయ్య పిలుపు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) 3వ జిల్లా మహాసభల విజయవంతానికి జరిగే ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మూడో మహాసభల పోస్టర్ ను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై యాకయ్య ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ఆవిష్కరించారు. మహాసభల సందర్భంగా వై యాకయ్య మాట్లాడుతూ మహాసభలలో భాగంగా మొదటి రోజు, తేదీ 23 నవంబర్ 2024 న సాయంత్రం ఐదు గంటలకు ఎన్టిపిసి గేట్ నెం.2 నుండి సుమారు 1000 మందితో భారీ ప్రదర్శన, అనంతరం మేడిపల్లి సెంటర్లో బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రదర్శన బహిరంగ సభకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. రెండవ రోజు నవంబర్ 24 వ తేదీ నాడు జిల్లా నలుమూలల నుంచి సిపిఎం పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులతో ప్రతినిధుల మహాసభ జరుగుతుంది. అలాగే ఈ మహాసభల సందర్భంగా జిల్లాలోని సమస్యలపై అనేక తీర్మానాలు చేస్తారని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం లో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు 26,000గా నిర్ణయించాలని, 100 పడకల ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే నిర్మించాలని, రాజీవ్ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలలో అనేకమంది ప్రజలు మరణిస్తున్నారు. కాబట్టి రోడ్డు ప్రమాదాల నివారణకు గోదావరిఖని జిఎం ఆఫీస్ నుండి రామగుండం బి పవర్ హౌస్ గడ్డ వరకు ఫ్లైఓవర్ నిర్మించాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేయాలని, సింగరేణికే బొగ్గు బ్లాక్లను కేటాయించాలని, పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం పార్టీ 3వ మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాంసాని శంకర్, ప్రధాన కార్యదర్శి ఎం రామాచారి, కోశాధికారి ఎన్ బిక్షపతి, సిపిఎం నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, అక్కపాక శంకర్, ఏం సాంబయ్య, ధరణి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండలంలో ఎక్లస్పూర్,ఆకెనపల్లి,బ్రాహ్మణపల్లి,మూర్మూర్, ఎల్లంపల్లి గ్రామాలలో వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

రైతుల కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ గారు అన్నారు.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గాం మండలం లోని ఎక్లస్పూర్, ఆకెనపల్లి, బ్రాహ్మణపల్లి, మూర్మూర్, ఎల్లంపల్లి గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు.లిఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ విశ్వ భారతి విద్యా సంస్థల అధినేత బంధారపు యాదగిరి ఎన్నిక

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



హైదరాబాద్ లైన్స్ క్లబ్ భవన్లో మంగళవారం రాత్రిజరిగిన ట్రస్మా రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో రెండు సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అందులో అధ్యక్షులుగా ఎస్ ఎన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ అనిల్ కుమార్, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి ,ఉపాధ్యక్షులుగా బంధారపుయాదగిరి గౌడ్ ఎన్నికయ్యారు. ఎన్టి టి పి సి విశ్వభారతి పాఠశాలల కరస్పాండెంట్ యాదగిరి గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా ట్రస్ట్ మాలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.ఎన్నిక రాష్ట్ర నాయకులు చింతల రామచందర్ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి అడ్వైజర్ అనంతరెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి ఎన్నికల అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని పాఠశాల సమస్యలకు పాఠశాల అభివృద్ధికి ఈ సంఘంకృషి చేస్తుందని నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్ ఎన్ రెడ్డి సెక్రటరీ అనిల్ కుమార్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాకు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పదవి రావడం చాలా ఆనందంగా ఉంది అని పెద్దపెల్లి జిల్లా ట్రస్మా అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి ,జిల్లా గౌరవ అధ్యక్షులు అంజా రెడ్డిజనరల్ సెక్రెటరీ తిరుపతిరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అదర్ సండే సమ్మారావు సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డిఇంకా ఇతర కరస్పాండెంట్లు పాఠశాల టీచర్స్ తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు

# సబ్ ప్లాన్ నిధులు అర్హులైన దళిత, గిరిజనులకే కేటాయించాలి

-అన్ని విభాగాలలో ఆర్ ఓ ఆర్ పాటిస్తూ ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు చేపట్టాలి.
-జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.
-ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి... రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య.





**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 13.**

అర్హులైన దళిత, గిరిజనులకే సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని, ప్రభుత్వ శాఖలోని అన్ని విభాగాల్లో ఆర్ ఓ ఆర్ పాటిస్తూ ఉద్యోగ పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని రాష్ట్ర దళిత గిరిజనుల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఓ జడ్పీ సీఈవో, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ గృహాల శాఖల మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, అధికారులతో సమీక్షా సమావేశాన్నినిర్వహించారు.అంతకుముందు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలను జల్లి అంజలి ఘటించారు. మావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను. జిల్లా ఎస్పీ, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు.ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని తొర్రూరు మహబూబాబాద్, ఆర్డీవోలు, గణేష్ కృష్ణవేణి,పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నర్మదను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.



భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రి కిధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన భూవివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని, జిల్లాలోని యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చదువుపై ఆసక్తి కలిగేందుకు అవగాహన కల్పించాలని, జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఎస్సీ ఎస్టీల భూములను కబ్జాలు కాకుండా పరిరక్షించాలని, పరిశ్రమల శాఖ పెండింగ్లో ఉన్న పథకాల అమలు పెండింగ్ ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి రూ.. 1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,లి మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని, జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ, విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డిఓ గణేష్, కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి.అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ చేన్నయ్య, జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ మధుసుదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డి ఎం హెచ్ఓ మరియన్న, సిపిఓ సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్- 3 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ -18 పరీక్షా కేంద్రాలలో 8 వేల 947 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు

## గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -13 అక్షరం న్యూస్**




జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ టిజిపిఎస్సి గ్రూప్ - 3 పరీక్షా ఏర్పాట్లు, సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.లిఅదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి షెడ్యూల్ ప్రకారం నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. గ్రూప్ 3 పరీక్షను పెద్దపల్లి జిల్లాలో మొత్తం 8 వేల 946మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని వీరి కోసం 18 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి 3 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసామని, పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు వీలుగా జాయింట్ రూట్ అధికారులను నియమించాలని అన్నారు. ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ సిబ్బందిని ఐడెంటిఫికేషన్ అధికారులు గానీ నియమించామని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష రాస విద్యార్థులకు అవసరమైన త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, పరీక్ష కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, బెల్ ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎవరు ఫోన్ తీసుకొని రావద్దని అన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ షాపులు మూసివేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. సమావేశంలో కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో గాయత్రి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 13 అక్షరం న్యూస్**

ఈ నెల 7 వ తేది నుండి 9 వ తేది వరకు తెలంగాణ నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ లో నిర్వహించిన 7 వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ మరియు 3 వ తెలంగాణ ఫాస్ట్ 5 సబ్ జూనియర్ నెట్ బాల్ చాంపియన్షిప్ 2024-25 లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థులు బండి చరణ్ పెగడ శ్రీశాంత్ లు పాల్గొని ప్రశంసా పత్రాలు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు తద్వారా పిల్లలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండటం జరుగుతుందన్నారు రాష్ట్ర స్థాయి ప్రశంసా పత్రాలు సాధించిన విద్యార్థులను పిఇటి స్రవంతి రాజు అనిల్ లను గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ అభినందించి జాతీయ స్థాయి లో కూడా రాణించి పతకాలు సాధించి పాఠశాలకు తద్వారా జిల్లాకు పేరు తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ పిఈటీ స్రవంతి రజియుద్దీన్ పాల్గొన్నారు



# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

### జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
### -ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
### నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
### రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
### - చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
### ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు -సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...



**న్యూఢిల్లీ:** బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ ప్రక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే ప్రక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.

అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది.

## అమెరికా యుద్ధనౌకలపై హూతీల దాడి: పెంటగాన్



వాషింగ్టన్: ఎర్ర సముద్రంలో హూతీతిరుగుబాటుదారులు మరోసారి రెచ్చిపోయారు. అమెరికాకు చెందిన యుద్ధ నౌకలపై వారు దాడి చేసినట్లు పెంటగాన్ వెల్లడించింది.తమ యుద్ధ నౌకలు బాబ్ అల్ మందాబ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న సమయంలో యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసినట్లు అమెరికా పేర్కొంది. దాదాపు ఎనిమిది వన్-వే అటాక్ అన్‌క్రూడ్ ఏరియల్ సిస్టమ్స్, ఐదు యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణులు, మూడు యాంటీ-షిప్ క్రూయిజ్ క్షిపణులతో విరుచుకుపడ్డారని.. యుద్ధ నౌకలోని సిబ్బంది వెంటనే వాటిని తిప్పికొట్టారని తెలిపింది. ఈ దాడిలో నౌకకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని.. సిబ్బంది ఎవరూ గాయపడలేదని పెంటగాన్ అధికార ప్రతినిధి మేజర్ జనరల్ పాట్ రైడర్ పేర్కొన్నారు.2023 నవంబర్‌లో ఎర్ర సముద్రం, ఏడెన్ గల్ఫ్‌లో నౌకలపై హూతీల దాడులు ప్రారంభమయ్యాయి. ఎర్ర సముద్రం మీదుగా జరిగే అంతర్జాతీయ నౌకా వాణిజ్యాన్ని వరుస దాడులతో అతలాకుతలం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హూతీల దాడుల నుంచి వాణిజ్య నౌకలకు రక్షణగా అమెరికా, ఇతర దేశాలు ఎర్ర సముద్రంపై సైనిక నౌకలను మోహరించాయి. వారిపై వైమానిక దాడులను సైతం నిర్వహించాయి. అయినా హూతీ రెబల్స్ దాడులను ఆపట్లేదు. ఇప్పటి వరకు వాణిజ్య నౌకలనే లక్ష్యంగా చేసుకున్న రెబల్స్ యుద్ధ నౌకలపై దాడి చేయడం చాలా అరుదు. కాగా ఇటీవల హూతీల ఆయుధ నిల్వ కేంద్రాలపై అమెరికా బలగాలు పలు వైమానిక దాడులు చేశాయని అధికారులు వెల్లడించారు.ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ ఏర్పాటు చేసిన ప్రతిఘటన కూటమిలో హమాస్, హెజ్బొల్లాలతో పాటు హూతీలూ భాగస్వాములు. వారు పాలస్తీనాను సమర్థిస్తున్నారు. సౌదీ అరేబియా, పాశ్చాత్య దేశాల మద్దతుతో నడుస్తున్న యెమెన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నిస్తున్న హూతీలకు ఇరాన్ మద్దతిస్తోంది. దీంతో గాజాలో ఇజ్రాయెల్ విధ్వంసాన్ని నిరసిస్తూ హూతీలు ఎర్ర సముద్రంలో దాడులకు దిగుతున్నారు. దాదాపు 35 దేశాలకు చెందిన రవాణా నౌకలపై వారు డ్రోన్లు, క్షిపణులతో 100కు పైగా దాడులు చేసినట్లు గతంలో అమెరికా రక్షణ శాఖ వెల్లడించింది.

## టీచర్ల సమయస్ఫూర్తి.. హెజ్‌బొల్లా డ్రోన్ దాడి నుంచి చిన్నారులు సేఫ్



ఇజ్రాయెల్ - హెజ్‌బొల్లా మధ్య భీకర పోరుతో పశ్చిమాసియాలో ఉద్రికత్తలు కొనసాగుతూనే ఉన్నాయి. టెల్ అవీవ్‌పై ఇటీవల క్షిపణులతో దాడి చేసిన హెజ్‌బొల్లా మరోసారి డ్రోన్‌ను ప్రయోగించింది.ఈ క్రమంలోనే అప్రమత్తమైన టీచర్లు పాఠశాలలో ఉన్న విద్యార్థులను రక్షించారు. సైరన్లు సరిగా వినిపించకపోయినా సమయస్ఫూర్తితో వ్యవహరించారు. ఈ మేరకు టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ కథనాలు ప్రచురించింది.' హెజ్‌బొల్లా ప్రయోగించిన డ్రోన్లలో ఒకటి ఇజ్రాయెల్‌లోని నెషెర్‌లో ఓ కిండర్‌గార్టెన్ స్కూల్ సమీపంలో పడింది. దాడి జరగడానికి ముందు ఆ ప్రాంతంలో ఎలాంటి సైరన్లు వినిపించలేదు. కానీ, పొరుగునే ఉన్న పట్టణంలో సైరన్లు మోగడంతో ఉపాధ్యాయులు అప్రమత్తమయ్యారు. డ్రోన్ దరి చేరడానికి ముందే చిన్నారులను అక్కడి నుంచి బాంబు షెల్టర్‌లోకి తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి విద్యార్థుల ప్రాణాలు కాపాడారు. అయితే.. ఆ ప్రాంతంలో సైరన్లు ఎందుకు మోగలేదన్న విషయంపై విచారణ చేపడుతున్న మని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ తెలిపింది.''నిజంగా అద్భుతం జరిగింది. మేమంతా పాఠశాలలో ఉన్నప్పుడు సైరన్లు మోగలేదు. కానీ, పొరుగునే ఉన్న పట్టణం నుంచి సైరన్లు వినిపించాయి. కానీ, అది అంత స్పష్టంగా లేదు. అయినప్పటికీ మేమంతా అప్రమత్తమయ్యాం. వెంటనే చిన్నారులను అక్కడి నుంచి క్షణాల్లో తరలించాం. స్వల్ప వ్యవధిలోనే భారీ శబ్దం వినిపించింది. అదృష్టవశాత్తు మేమంతా ప్రాణాలతో బయటపడ్డాం. మాకు ఎలాంటి గాయాలు కాలేదు" అని టీచర్ సారా యసూర్ వివరించారు.పాఠశాల వెలుపల ఉన్న చెట్టుపై డ్రోన్ కూలింది. ఈ దాడి కారణంగా పాఠశాల తీవ్రంగా దెబ్బతింది. ఎవరూ అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

## ట్రంప్ రాకకు ముందే న్యాయమూర్తులను నియమిస్తున్న డెమోక్రట్లు..!



అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ క్రమంలో కాంగ్రెస్‌లోని సెనెట్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. డెమోక్రట్లు ఫెడరల్ న్యాయమూర్తుల నియామకాలను చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడ్డాయి.వచ్చే ఏడాది జనవరి 20న డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జో బైడెన్ అమెరికా డిస్ట్రిక్ కోర్టు జడ్జిగా పెర్రీని నియమించారు. దీంతో పాటు సెనెట్ ఆమోదం కోసం మరో 31 మంది ఎదురుచూస్తున్నారు. అధ్యక్షుడు నామినేట్ చేసిన న్యాయమూర్తులకు సెనెట్ నుంచి ఆమోదం లభిస్తే.. వారిని ఆ పదవి నుంచి తొలగించడం వీలుకాదు. ఇది అమెరికా రాజ్యాంగం సెనెట్‌కు కల్పించిన అధికారం. దీనిని ఉపయోగించుకునే డెమో క్రట్లు తమ పదవిని వీడేలోగా ఫెడరల్ న్యాయమూర్తుల నియామకాలు చేపడుతున్నారు.ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో 234 నియామకాలు చేశారు. జో బైడెన్ అధ్యక్ష పదవి ప్రారంభమైనప్పటి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కేతంజీ బ్రౌన్ జాక్సన్‌తో సహా 213 మంది జ్యూడిషియల్ నామినీలను నియమించినట్లు సెనెట్ ధ్రువీకరించింది. ఇందులో మూడింట రెండో వంతు మహిళా న్యాయమూర్తులున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే మిగిలిన నామినీల నియామకాలను సైతం వేగంగా పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది.బైడెన్ నామినీలను నియమించడాన్ని డొనాల్డ్ ట్రంప్, ఆయన మద్దతుదారులు ఎలాన్ మస్క్ తప్పుబట్టారు. దాన్ని వెంటనే నిలిపివేయాలని సెనెట్‌కు పిలుపునిచ్చారు. తాము నియమించుకున్న న్యాయమూర్తులతో డెమోక్రట్లు ముందుకుసాగాలని చూస్తున్నారని ట్రంప్ విమర్శించారు.

## సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడు

### పదవి కోసం ఎంతటికైనా తెగిస్తాడు
### గతంలో ప్రభుత్వాన్ని కూల్చటానికి ఎన్నో కుట్రలు చేశాడు

అమరావతి, : సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడని, పదవి కోసం ఎంతటికైనా దిగజారుతాడని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వం ఫెయిల్ కావాలని ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు నుంచే అంతర్జాతీయ అంశంగా వైసీపీ పాలనపై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ విషయంలో ఎన్టీఆర్ నటన కంటే చంద్రబాబు నటన మామూలుగా లేదని విమర్శించారు. తాడేపల్లి నివాసం నుంచి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ డ్రామా బడ్జెట్ అని వ్యాఖ్యనించారు. కూటమి ప్రభుత్వం మోసాలు, అబద్ధాలు బయటకు వస్తాయనే ఇంతకాలం బడ్జెట్ పెట్టలేదని విమర్శించారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, గవర్నర్ ప్రసంగంలోనూ అబద్ధాలు చెప్పించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ పాలనపై చంద్రబాబు ఆర్గనైజ్డ్ క్రిమినల్స్‌లా దుష్ప్రచారం చేశారని విమర్శించారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లని, రూ. 12 లక్షల కోట్లని, రూ. 14 లక్షల కోట్లు అప్పులంటూ తప్పుడు ప్రచారం చేశారని దుయ్యబట్టారు. చివరకు రూ. 6 లక్షల 46 వేల కోట్లు చేసిందని బడ్జెట్‌లో పొందుపరచారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 3.13 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థనూ వైసీపీ హయాంలో సక్రమంగా నిర్వహించామని వెల్లడించారు. చంద్రబాబు హయాంలో అప్పులు 19శాతం పెరిగితే మా హయాంలో 15శాతం అప్పులు పెరిగాయని వివరించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించినందుకు మాకు అవార్డు ఇవ్వాలని, రెండు సంవత్సరాలు కోవిడ్ ఉన్నప్పటికీ చంద్రబాబు కన్న బెటర్ పాలన అందించామని పేర్కొన్నారు. 2014-19 వరకు చంద్రబాబు పాలనలో 42,183 కోట్లు బకాయి పెట్టిపోగా వైసీపీ వాటిని చెల్లించిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని వైఎస్ జగన్ ఆరోపించారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 13(అక్షరం న్యూస్):

అనారోగ్యం బారినపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన చుంచు కృష్ణ (40) హార్వెస్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవించేవాడు. గత కొన్ని సంవత్సరాలుగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఎన్నో ఆసుపత్రులు తిరిగాడు. చివరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న కృష్ణ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించి , ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నూతన విందు ఫ్యామిలీ హోటల్ ను ప్రారంభించిన తహసిల్దార్ వకీల్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 13 అక్షరం న్యూస్: మండలంలోని జమ్మికుంట వెళ్లే మార్గంలో మెయిన్ రోడ్డుకు ఆనుకొని నూతనంగా ఏర్పాటు చేసిన విందు ఫ్యామిలీ హోటల్ ను కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ వకీల్ బుధవారం వారి ఆహ్వాన మేరకు హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. హఫీజోద్దీన్, రహీం, సదయ్య, తాజుద్దీన్, ఖదీర్ అను వారి తో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫ్యామిలీ హోటల్ ను తాసిల్దార్ వారి సిబ్బందితో వచ్చి ప్రారంభోత్సవంచేయడం జరిగింది. ఈ హోటల్ తో చిన్నచిన్న శుభకార్యాలకు, పుట్టినరోజు వేడుకలకు క్యాటరింగ్ తో పాటు అన్ని రకాల వంటలను ఆర్డర్ పై చేసి ఇవ్వబడును అని విందూ హోటల్ యాజమాన్యం ఈ సందర్భంగా తెలపడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి కుట్టు మిషన్ వితరణ



లయన్స్ క్లబ్ చేయూత...

ఖమ్మం /తల్లాడ నవంబర్ 13( అక్షరంన్యూస్)

ఓ నిరుపేద కుటుంబానికి ఖమ్మం లయన్స్ క్లబ్

కుట్టు మిషన్ ఉచితంగా అందజేసి ఆ కుటుంబానికి చేయూతనందించింది. కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన కుక్క నాగేంద్ర కుటుంబం అతి పేదరికం అనుభవిస్తుంది. నాగేంద్ర కూలి పనులు చేసుకుంటుండగా, భర్త వినోద్ ఆటో నడుపుతూ కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. ఆటో కిరాయిలు సరిగా దొరకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు తమ కమిటీతో చర్చించి ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు 7500 రూపాయల విలువ గల కుట్టు మిషన్ ను బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నాగేంద్ర దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి గోవిందరావు, పిడిజిలు లయన్ డాక్టర్ రాఘవ రెడ్డి, లయన్ మురళీధర్ రావు, లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రరావు, విశ్వేశ్వరరావు, మల్లికార్జున్, దుర్గాప్రసాద్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి... అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి



ధాన్య కొనుగోలు కేంద్ర ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ధాన్య కొనుగోళ్లలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్

పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ కూసుమంచి మండలం పాలేరు లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, ధాన్య కొనుగోలును పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. కేంద్ర పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని? రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువెళ్తున్నారా? ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతున్నదని ? అడిగి తెలుసుకున్నారు. చెత్త, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు ధాన్యాన్ని 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

## నేటితో ముగియనున్న జోనల్ గేమ్స్..





ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రానున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు...

విశిష్ట అతిథిగా వైరా శాసనసభ్యులు బాలావత్ రాందాస్ నాయక్...

ఖమ్మం/ వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం వైరాలో గత మూడు రోజులుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న సంక్షేమ గురుకులాల జోనల్ స్పోర్ట్స్ మీట్ నేటితో గురువారం ముగియనున్నది. మూడవరోజు పోటాపోటీగా జరిగిన పలు గేమ్స్ మరియు స్పోర్ట్స్ ఈవెంట్స్ లో పలువురు విద్యార్థులు గెలుపును అందుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ డి సమత తెలిపారు. లాంగ్ జంప్, హై జంప్, 400 రిలే రన్నింగ్, క్యారమ్స్, చదరంగం తదితర క్రీడాంశాలలో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు తలపడి ఫైనల్స్ కు చేరుకున్నట్లు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఓవరాల్ ఇన్చార్జ్ కె శ్రీదేవి వెల్లడించారు.సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో వైరా తహసీల్దార్ కె.వి శ్రీనివాసరావు చేతుల మీదుగా మూడవరోజు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా వైరా కళాశాల విద్యార్థిని నాగసుష్మ ఇంటర్మీడియట్ బైపిసి,ద్వితీయ సంవత్సరం నృత్యం అలరించింది. స్పందించిన తహసీల్దార్ నగదు బహుమతిని అందజేశారు.

కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్స్ చాలా జ్యోతి పివి పద్మావతి ఎం పద్మావతి, లిల్లీ, మైథిలి, గంటేల సుజాత,ఐనాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

3వరోజు విజేతలవివరాలు..అండర్ 14 విభాగంలోడ్కిస్ త్రో పోటీలో

ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా పి. కీర్తి (నేలకొండపల్లి)పి.సుప్రియ (ఇల్లందు) ఆర్ ప్రశాంతి ( పాల్వంచ)

హై జంప్ పోటీల్లో..

ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా జి. శ్రీ హర్షిని( ఇల్లందు) బి వైష్ణవి (ఇల్లందు) రేష్మ (వైరా)400 మీటర్స్ పరుగు పందెం..

ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా ఎస్. భార్గవి (వైరా) జి. మంజని (కల్లూరు), మహాలక్ష్మి (ఇల్లందు) 600 మీటర్ల పరుగు పందెం. ప్రథమ,ద్వితీయ స్థానాలు వరుసగా టి.రెసోనా (వైరా) పి. స్రవంతి (కల్లూరు) జి మంజుని (కల్లూరు)

టెన్నికాయిట్ పోటీల్లో.. ప్రథమ స్థానం దానవాయిగూడెం ద్వితీయ స్థానం వైరా

చదరంగ పోటీలో.. ప్రథమ ద్వితీయ బహుమతులు వరుసగా జి హర్షిత( అడవి మల్లెల) ఎన్ షణ్ముఖ (ఎర్రుపాలెం) జె. శ్రీకళ (నేలకొండపల్లి)క్యారమ్స్ డబుల్స్ ల్లో.. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా టి. దైవన్య- విద్య శ్రీ (నేలకొండపల్లి), ఆర్. స్వర్ణ - మనస్వి శ్రీ జోష్ణ (కూసుమంచి) జి. వెన్నెల - బి ఉదయశ్రీ (టేకులపల్లి)ఓవరాల్ ఇన్చార్జ్ కె శ్రీదేవి ఆధ్వర్యంలో ఈరోజు అండర్ 14 17 19 విభాగాల్లో ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయి.ఈరోజు జరిగిన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో బోస్, శ్రీలత రంగారావు రామ్మోహన్ టి సాయి కిరణ్ సంజీవరెడ్డి రాజేశ్వరరావు వైస్ ప్రిన్సిపల్ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో నెహ్రూ జయంతికి ఆహ్వానం..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం: భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించనున్నారు. ఉదయం 10:15 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలకు ఆహ్వానం పలుకుతూ బుధవారం ఓ ప్రకటన విడుదలైంది. పార్టీ శ్రేణులంతా సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 13(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్, మాణిక్య పూర్, రత్నగిరి గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన అనే రీతిలో ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి మహేందర్, మద్దసాని సదానందం, వల్లపు మహేందర్, కాంగ్రెస్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి, అశోక్ ముఖర్జీ, ప్రమోద్ రెడ్డి, కొమురయ్య, సాంబయ్య, శ్రీనివాస్, పోగుల శ్రీకాంత్, శివకుమార్, జాన ప్రవీణ్, వంగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన అభిమానులకు కాంగ్రెస్ కార్యకర్తలకి కీలక విజ్ఞప్తి...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఈనెల 15వ తారీఖున తన పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి ఆడంబర కార్యక్రమాలను నిర్వహించ వద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తన అభిమానులకు కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం కేక్ కటింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని రాష్ట్రమంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో తెలుగు ప్రజలు తనపై చూపించిన అభిమానంతో జిల్లా సమగ్ర అభివృద్ధి తో పాటు రాష్ట్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని భవిష్యత్తులో కూడా మీ ప్రేమ అభిమానాలతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితోపాటు జిల్లాలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శ్రీరామచంద్రుడు దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ...

**రైతు సంక్షేమమే పార్టీ ధ్యేయంగా పని చేస్తుంది....**

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



ఖమ్మం/వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు

రైతులతో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ....

వైరా రిజర్వాయర్ ఆయకట్టు క్రింద యున్న రైతులందరికీ రబీ పంట వేసుకోవడానికి రైతు పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తద్వారా మీకు ఒక ప్రతిష్టమైన హామీ ఇస్తున్నాను ఈ రెండు మూడు రోజుల్లో రైతులు వారి యొక్క భూమి సారాన్ని బట్టి పంటలు వేసుకోవాలని దానికి కావలసిన నీటి సరఫరా ను ఈ రెండు మూడు రోజుల్లోగా ప్రకటన చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ రైతు సంక్షేమమే పార్టీ ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్

పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, మాజీ మార్క్ పేడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్, వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదూనూరి సీతారాములు, టి పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, దాసరి దానియేలు, దొడ్డ పుల్లయ్య, సీపీయం పార్టీ కార్యదర్శి బొంతు రాంబాబు, చింత నిప్పుల మురళి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందవడపు మధుసూదన రావు, సిపిఐ పార్టీ కార్యదర్శి యామాల గోపాలరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ నరసింహారావు,బి.డి.కే.రత్నం,పొదిలి హరినాథ్, సూర్యదేవర శ్రీధర్,బొళ్ళ గంగారావు,పాలేటి నరసింహారావు,రాంపూడి రోశయ్య, మచ్చ బుజ్జి, మట్టూరి కృష్ణారావు, మట్టూరి వెంకటేశ్వరరావు,

పల్లపు కొండలు,మట్టూరి నాగేశ్వరరావు,పణితి శ్రీను,మొక్కాగొపాలకృష్ట, గాలి శ్రీను,కన్నెగంటి నాగేశ్వరరావు, దార్న రాజశేఖర్,మొరంపూడి బాబు, పినపాక మాజీ సర్పంచ్ రాజు, కర్నాటి హనుమంతురావు, ఆది ఆనందరావు, కొల్లి రమేష్, చప్పిడి వెంకటేశ్వరరావు, చింత నిప్పు మాధవరావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి,తొటకూర జగ్గయ్య, శీలం సురేందర్ రెడ్డి,గొసు రాధా కృష్ణ, శీలం శ్రీనివాస్ రెడ్డి, గుత్తా రామారావు, నర్వనేని బుజ్జి, నర్వనేని గోపాల రావు, నర్వనేని అశోక్, చింత నిప్పు శ్రీను, మల్లు రామకృష్ణ,కొసూరి వెంకట రమణ, బండి వెంకటేశ్వరరావు, అయిలూరి కోటి రెడ్డి,శీలం వెంకట్రామిరెడ్డి, తేళ్ళూరి వీరయ్య, ముత్తవరపు కృష్ణ, ధూళిపాళ్ల కిషోర్, నాగన్న బోయిన కృష్ణ, పఠాన్ జాన్, ఎస్.కె సైదా, మిట్టపల్లి సతీష్, నల్లమోతు వెంకటేశ్వరరావు, మంచాల జయరావ్, ఇరిగేషన్

ఈఈ మరియు డి ఈ, వ్యవసాయ శాఖ ఏడిఏ తుమ్మలపల్లి కరుణ శ్రీ, అధికారులు, అఖిలపక్ష పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 48 సంవత్సరాల తరగని వెలుగుల రామగుండం ఎన్టీపీసీ జైత్రయాత్ర

### నేడు ఎన్టీపీసీ రామగుండం ఆవిర్భావ దినోత్సవం

జ్యోతి నగర్ ఎన్టిపిసి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ 1975లో స్థాపించిన అనంతరం బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి సంకల్పించింది. బొగ్గు నీరు పుష్కలంగా ఉన్న రామగుండంలో 2100 మెగావాట్ల సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రధానమంత్రి చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా 1978 నవంబర్ 14న రామగుండం ప్లాంటుకు ఆనాటి ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ శంకుస్థాపన చేశారు. 200 మెగావాట్ల మూడు యూనిట్లు ఒకటవ దశలో, 500 మెగావాట్ల మూడు యూనిట్లు రెండవ దశలో సుమారు 2060 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టారు. మొదటి 200 మెగావాట్ల ఒకటవ యూనిట్ విజయవంతంగా 1983 నవంబర్లో విద్యుత్పత్తి చేసింది. 1984లో మిగతా రెండు యూనిట్లు ఉత్పత్తి ప్రారంభమైంది. అనంతరం రెండవ దశలోని 500 మెగా వట్ల మూడు యూనిట్ల నిర్మాణ ప్రారంభమైంది. 1988, 89 సంవత్సరాల ఈ మూడు యూనిట్లో ఉత్పత్తి దశలో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 14 సంవత్సరాలకు బీసీ ఆ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 2004లో 500 మెగావాట్ల ఏడవ యూనిట్ ప్రారంభమైంది. ఏడాదికి 21 మిలియన్ యూనిట్ల విద్యుత్పత్తి లక్ష్యంతో ప్రారంభమైన ఈ యూనిట్లలో లక్ష్యాన్ని మించి 100% పి ఎల్ ఎఫ్ తో పవర్ జనరేషన్లో అనేక రికార్డులు సృష్టించారు. సింగరేణి బొగ్గు గనుల నుంచి రోజు 30000 టన్నుల బొగ్గు రవాణా జరుగుతుంది. ఆ రోజుల్లో శ్రీరామ్ సాగర్ ప్రధాన కాలువ ద్వార మూడు టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్కు నీరు సరఫరా చేస్తున్నారు. ఇప్పుడు ఎల్లంపల్లి గోదావరి నది ప్రాజెక్టు ద్వారా పైప్లైన్ తో నీరు సరఫరా జరుగుతుంది. ఈ రిజర్వాయర్లో ఆసియా ఖండంలోని అతిపెద్ద 100 మెగావాట్ల సోలార్ ఫ్లోటింగ్ పవర్ స్టేషన్ నిర్మాణం జరిగింది. అంతకుముందు టౌన్షిప్ పక్కన స్థలంలో పది మెగావాట్ల గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ పవర్ స్టేషన్ నిర్మించారు. ఇక్కడ మరో 15 మెగా పట్ల సోలార్ పవర్ స్టేషన్ నిర్మించాల్సి ఉండగా అనేక ఆందోళనల వల్ల అంతరాయం కలిగింది. అయితే రిజర్వాయర్ సమీపంలో మరో 125 మెగావాట్ల సోలార్ పవర్ స్టేషన్ నిర్మాణం ప్రారంభమైంది. అంతేకాకుండా రిజర్వాయర్ లోనే మరొక 75 మెగావాట్ల ఫ్రోటీన్ సోలార్ పవర్ స్టేషన్ నిర్మాణం కొనసాగుతోంది. ఒకప్పుడు 200 మంది ఉద్యోగులు 300 మంది అధికారులు పనిచేసే ఎన్టిపిసి రామగుండంలో ప్రస్తుతం 400 మంది అధికారులు 300 మంది ఉద్యోగులు 3, 000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. రామగుండం ఎన్టిపిసి నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక మహా కేరళ తమిళనాడు పాండిచ్చేరి గోవా ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు సరఫరా చేస్తారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఎన్టీపీసీ 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రానికి అందించాలని చట్టం చేశారు. ఈ మేరకు 2016లో 800 మెగా వాట్ల రెండు సూపర్ క్రిటికల్ యూనిట్ల నిర్మాణం ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ రెండు



యూనిట్లు గత సంవత్సరం నుంచి ఉత్పత్తి దశలో ప్రవేశించి తెలంగాణ రాష్ట్రానికి 80% విద్యుత్తును అందిస్తున్నాయి. మరో 800 మెగావాట్లు మూడు యూనిట్ల నిర్మాణానికి ఎన్టిపిసి నిర్ణయించుకుంది. ఈ మేరకు బడ్జెట్ కేటాయించి ఎల్ అండ్ టి సంస్థకు టెండర్లు కేటాయించింది. 2025 లో ఈ మూడు యూనిట్ల నిర్మాణం ప్రారంభం కానున్నది. దీంతో భారత దేశంలోనే అతిపెద్ద విద్యుత్తు ఉత్పత్తి కేంద్రంగా రామగుండం ఎన్టిపిసి ప్రసిద్ధి కెక్కుతుంది. సింగరేణి బొగ్గు గనులు ఆధారంగా రామగుండం ఎరువుల కర్మాగారం ఎన్టీపీసీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కేశవ రామ్ సిమెంట్ ఫ్యాక్టరీ తో ఈ ప్రాంతం కార్మిక క్షేత్రంగా వెలుగుతోంది. ఎన్టిపిసి రామగుండంలో బొగ్గు రవాణా ఎంజీఆర్ సిస్టం ద్వారా రైలు వ్యాగన్ నుంచి సింగరేణి నుంచి సరఫరా జరుగుతుంది. ఇకపోతే మొదటి దశ లోని 200ల మెగావాట్ల మూడు యూనిట్లను సుమారు 700 కోట్లతో ఆధునికరించారు దీంతో ఈ యూనిట్లలో తిరిగి 200 కు పైచిలుకు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెరుగుతోంది. పర్యావరణ కాలుష్య నియంత్రణ కోసం ప్రతి యూనిట్లో ఫ్లో గ్యాస్ డీసల్ఫరైజేషన్ సిస్టం ఏర్పాటు చేశారు. కార్బన్ మోనాక్సైడ్ వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం విధించిన షరతుల మేరకు కొత్త యూనిట్లలో సైతం ఎప్జిడి యూనిట్లను నిర్మిస్తున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతా రూపురేఖలను మార్చివేసిన ఎన్ టి పి సి ఈ ప్రాంతంలో లక్షలాది చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తుంది. అంతేకాకుండా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల కింద ప్రతి ఏటా కోట్ల రూపాయలు ఇచ్చి సమీప ప్రాంత గ్రామ ప్రజలకు విద్యార్థినీ విద్యార్థులకు అనేక వసతులు కల్పిస్తోంది. గత పది సంవత్సరాలుగా బాలిక సాధికారత మిషన్ కింద ప్రతి ఏటా 120 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది. ఎన్టిపిసి ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన టౌన్షిప్ చక్కని రోడ్లు షాపింగ్ సెంటర్లు కమ్యూనిటీ హాల్స్ పార్కులు బ్యాంకులు పోస్ట్ ఆఫీస్ లో స్కూల్స్ కేంద్రీయ విద్యాలయ సంస్థలు ఏర్పాటు చేశారు నిరంతరం ప్లాంటు సిఐఎస్ఎఫ్ జవాన్లపహారాలో భద్రత ఏర్పాట్ల మధ్య ఉత్పత్తి కొనసాగిస్తుంది టౌన్షిప్ లో సైతం ప్రైవేట్ సెక్యూరిటీ ఏర్పాటు చేశారు పర్యావరణ సేఫ్టీలో అనేక అవార్డులు రామగుండం సాధించింది. అత్యుత్తమ ప్రమాణాలతో అధునాతన సాంకేతిక నైపుణ్యం తో దేశంలోనే రామగుండం పవర్ ప్లాంట్ లోని అన్ని యూనిట్లు దాదాపు ఉత్పత్తిలో అనేక రికార్డులు సృష్టించాయి. 47 సంవత్సరాలు పూర్తయి 48వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఎన్టిపిసి రామగుండంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు.



## లఘు చిత్రాల పోటీల విజేతలకు బహుమతి ప్రధానం .. మట్టిలో మాణిక్యం కు ప్రథమ బహుమతి




జ్యోతి నగర్ నవంబర్ 13
ఎన్టిపిసి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సాంస్కృతిక ప్రదర్శనలు అంతిమంగా సమాజ చైతన్యమే లక్ష్యంగా ఉండాలని పలువురు వక్తలు సూచించారు. స్థానిక నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, రామగుండం ట్రస్మా సహకారంతో 'విద్యా విలువలు' అంశంతో ఇటీవల నిర్వహించిన లఘు చిత్రాలపోటీ విజేతలకు బహుమతులు అందజేసి, అభినందించారు. స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో స్కూల్ లో మంగళవారం రాత్రి నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య, టీవీ, సినీ నటులు వాలి సత్య ప్రకాష్ మాట్లాడుతూ సమాజాన్ని ఆలోచింపజేసే కథాంశంతో లఘు చిత్రాల పోటీ నిర్వహించడం అభినందనీయమన్నారు. నేడు సోషల్ మీడియా చాలా ప్రభావశీలంగా ఉందని, సమకాలీన అంశాలపై లఘు చిత్రాలు నిర్మించాలన్నారు. వచ్చిన చిత్రాలను ప్రదర్శించగా..'మట్టిలో మాణిక్యం' లఘుచిత్రం ప్రథమ బహుమతి, 12వేల రూపాయలు గెలుచుకోగా, 'అక్షర' ద్వితీయ బహుమతి, ఆరు వేల రూపాయలు, 'విద్య' తృతీయ బహుమతి, మూడు వేల రూపాయలు, 'విలువ, టీవీ వద్దు-చదువే ముద్దు' ప్రోత్సాహక బహుమతులు గెలుచుకున్నాయి. అతిథులు విజేతలకు నగదు బహుతులతో పాటుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లులందజేసి, దర్శక నిర్మాతలను, అతిథులను శాలువాలతో సత్కరించారు. సంస్థ అధ్యక్షులు పీఎస్ అమరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవ రెడ్డి, బుచ్చి రెడ్డి, సీనియర్ పాత్రికేయులు మల్లావర్జుల వంశీ, దయానంద్ గాంధీ, మేజిక్ రాజా, సంస్థ ప్రధాన కార్యదర్శి దామెర శంకర్, విజయానంద్, సంజీవ్, డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, వేముల అశోక్, చిత్ర దర్శక, నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లం హర్షిత నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన వివేక్ వెంకటస్వామి




ఓదెల/పెద్దపల్లి నవంబర్ 13(అక్షరం న్యూస్) ఓదెల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లం సతీష్ పుత్రిక హర్షిత నూతన వస్త్ర అలంకరణకు హాజరై హర్షితను అక్షంతలు వేసి ఆశీర్వదించిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మాకు ఎంతో అనుబంధ ఉందని అందుకే వదల అంటే నాకు చాలా ఇష్టమని ఓదెల గ్రామ ప్రజలకు కమిటీ మెంట్ ఉన్న వారిని అందులో అల్లం సతీష్ ఎంతో సన్నిత మిత్రుడని తన కూతురు హర్షిత మంచి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ నాయకులు చికట్ల మొండయ్య బోడ కుంటి చిన్నస్వామి , దేశిని కోటి ,చిన్నస్వామి ,పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ , బాలసాని సతీష్ ,సాతూరి రవి , కుంచం మల్లయ్య , పలకల సాగర్ , సామ రాజేందర్ , భీష్మాచారి , గట్టు సమయ్య , కసారపు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు...

## పేదవారికి పట్టాలు ఇచ్చి ఆదుకోవాలి



వెల్గటూర్ /జగిత్యాల/ అక్షరం న్యూస్:-వెల్గటూర్ మండలంలోని పాశిగామ గ్రామంలో 1090 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూములను ఆక్రమణలు చేస్తున్నారని గ్రామస్తులను తాసిల్దార్ శేఖర్ ప్రత్యక్షంగా వెళ్లి అడ్డుకున్నారు. గ్రామంలోని ఒక్కొక్కరు 1.75 గుంటల చొప్పున ప్రభుత్వ భూమిని ఆక్రమణలు చేస్తున్నారని ప్రభుత్వం నుండి ఎలాంటి పట్టాలు లేకుండా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఇల్లు కడితే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. మరోవైపు గ్రామంలోని గ్రామస్తులు మాత్రం మేము పేదవారిమేనని మాకు ప్రభుత్వ స్థలంలో పట్టాలు ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని అధికారులకు విన్నవిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేశ్వరి,పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో విద్యుత్ శాఖ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమావేశం ...



### జిల్లా వ్యాప్తంగా హాజరైన ఇంజనీర్లు ఉద్యోగులు కార్మికులు ఆర్టిజన్ అన్ మేన్ లు..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం : విద్యుత్ శాఖలో రూలు ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని , ఉద్యోగుల సంఖ్య పెంచాలని , కాళీ పోస్టులు భర్తీ చేయాలని , ఉద్యోగుల పనిచేసే ప్రదేశాల్లో రక్షణ పరికరాలు మరియు రక్షణ కల్పించాలని , హాజరైన కంపెనీ అధ్యక్ష ఆనంద , కుమారస్వామి , రాష్ట్ర నాయకులు కిరణ్ చక్రవర్తి లు కోరారు . ఈ సమావేశం అధ్యక్షులు కుక్కల రామారావు అధ్యక్షతన జరిగినది . దీనిలో పాల్గొన్న కార్యదర్శి రామకృష్ణ ప్రగతి నివేదికను ప్రవేశ పెట్టినారు . దశలవారీగా కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించుట జరిగిందని అన్నారు . అనేకమందికి ట్రాన్స్ఫర్ లో గాని ఇతర అంశాలలో గాని అండగా నిలిచి అసోసియేషన్ లో వారికి తోడుగా నిలిచిందని పేర్కొన్నారు . డిపార్ట్మెంట్లో ఇంకా ప్రమోషన్ ఇవ్వాల్సిన వారు ఉన్నారని త్వరగా వారికి ప్రమోషన్లు అందజేయాలని కోరారు .

## మర్రి పుల్లయ్య నివాళులర్పించిన...ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ,ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు .



ఖమ్మం/వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

వైరాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి పుల్లయ్య దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ , టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మర్రి పుల్లయ్య మరణం పార్టీకి తీరని లోటని వారికి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ల.రంగారావు, గంగారావు,నాగా జయరాం, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల.వెంకట్ యాదవ్,సైదుబాబు మరియు బందుమిత్రులు హాజరయ్యారు.

## గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163

ఽష్గఅమలు: పోలీస్ కమిషనర్...

ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నవంబర్ 17 నుండి 18 వరకు జరిగే గ్రూప్-%×××% పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 %దీచీూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.నవంబర్ 17 నుండి 18 వరకు 87 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్- %×××% పరీక్షల సందర్భంగా నవంబర్ 17 ఉదయం 6:00 గంటల నుంచి నవంబర్ 18 సాయంత్రం 6:00 వరకు అంక్షాలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు,సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## గణపతి ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళమిచ్చిన కొప్పుల చంద్రశేఖర్..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 13( అక్షరంన్యూస్)

ఖమ్మం అర్బన్: రామన్నపేటలోని మారుతీ నగర్ లో స్వయంభు శ్రీ విజయ గణపతి మందిరం నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రూ.50 వేల విరాళం ఇచ్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం శ్రీ విజయ గణపతి మందిరం శంకుస్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు రూ. 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని.. విఘ్నాలు తొలగించే ఆ వినాయక ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేసే అవకాశం రావడం అదృష్టమని అన్నారు. భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు దిద్దుపూడి వెంకటేశ్వరరావు, నిరంజన్, నాయకులు నరేష్,

సుదీర్, శ్రీనివాసరావు, వాస్తు సిద్ధాంతి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ 18 వ వార్డు అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

**- కాంగ్రెస్ నాయకుడు సురేష్‌గౌడ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 13/ అక్షరం న్యూస్ : బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డులో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను కల్పించడం జరుగుతుందని కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ తెలిపారు. బుధవారం వార్డు పరిధిలోని ధాత్రి కాలనీలో హెచ్ఎండీఏ ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులను కాంట్రాక్టర్ సురేందర్ రెడ్డి, హెచ్ఎండీఏ, ఏఈ, కాలనీ వాసులతో కలిసి రోడ్డును, డ్రైనేజీ లైన్లను స్థానిక కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాత్రి కాలనీలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చొరవ చూపుతున్నామన్నారు. త్వరలోనే కాలనీలో రోడ్లు, డ్రైనేజీ లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. దీంతో ప్రజల ప్రయాణాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వివరించారు.

యువతి పెళ్లికి పుస్తె మెట్టెలు అందించిన మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 13/ అక్షరం న్యూస్ : నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో పేదలకు తమకు తోచిన సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్ అన్నారు. వట్టినాగులపల్లి ప్రాంతానికి చెందిన చాకలి పాండు కూతురి పెళ్ళికి పుస్తే మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్ మాట్లాడుతూ.. పేదల ఇళ్లల్లో పెళ్లిళ్లు జరిగితే తమ వంతుగా సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఇలా సాటి మనిషికి సాయం చేయడం వల్ల మనశ్శాంతి దొరుకుతుందని వివరించారు. ఇంకా వట్టినాగులపల్లిలో పేదలకు తమకు తోచిన సాయం చేసేందుకు ముందుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా లోని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన... వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన వైరా ఏసీపీ రహిమాన్..



ఖమ్మం/వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

వైరా వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వడ్లు కొనుగోలు కేంద్రాన్ని వైరా ఏసీపీ ఎం.ఏ రహమాన్, సిఐ సాగర్ లు సందర్శించారు.వడ్లు కొనుగోలుపై సెక్రటరీ మరియు సిబ్బందితో మాట్లాడారు. మార్కెట్ లో ఏలాంటి సమస్యలు తలెత్తిన స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రతి రోజు పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని సూచించారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి......

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులకు /గోదాములకు తరలించాలి..

నిర్ణీత సమయంలో ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలి..

ప్రశాంతంగా గ్రూప్- 3 పరీక్షలు నిర్వహించాలి..

ధాన్యం, పత్తి కొనుగోళ్ళు, సమగ్ర ఇంటింటి సర్వే, నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలు, గ్రూప్ -3 పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన... రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



ఖమ్మం /తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ధాన్యం, పత్తి కొనుగోళ్ళు, సమగ్ర ఇంటింటి సర్వే, నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల, గ్రూప్ -3 పరీక్షలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో లిసీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,లి గ్రూప్-1 పరీక్షలు మాదిరిగానే నవంబర్ 17, 18న జరిగే గ్రూప్-3 పరీక్షలను పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నా పత్రాలు, ఓఎంఆర్ షీట్ల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులను చెక్ చేసేందుకు అవసరమైన సిబ్బంది ఏర్పాటు, తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు నిర్వహించాలని సిఎస్ తెలిపారు.

జిల్లాలో ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం, ధాన్యం కొనుగోలు, ధాన్యం తరలింపు అంశాలను పరిశీలించాలని సీఎస్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సన్న వడ్లు కొనుగోలు సమయంలో జాగ్రత్తలు పాటించాలని, దొడ్డు వడ్లు కలవకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని, వివరాలు నమోదు చేసిన, 48 గంటలు వ్యవధిలో నగదు చెల్లించడం జరుగుతుందని అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అధికంగా రద్దీ ఉండకుండా ప్రణాళికాబద్ధంగా ధాన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. రెగ్యులర్ గా ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా ఉన్నత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. కొనుగోలు ప్రక్రియపై వచ్చే వ్యతిరేక వార్తలకు స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్లు పత్తి పంట కొనుగోలుపై సైతం శ్రద్ధ వహించాలని అన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని అన్నారు. సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేయాలని అన్నారు. నవంబర్ 16 నుంచి డేటా ఎంట్రీ ప్రారంభించాలని సిఎస్ తెలిపారు. డేటా ఎంట్రీ కోసం గుర్తించిన ఆపరేటర్లు, కంప్యూటర్ సిస్టం మొదలగు ఏర్పాట్ల వివరాల నివేదికలను సమర్పించాలని సిఎస్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లితెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డిలి మాట్లాడుతూ, గ్రూప్ -3 పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1401 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, 5 లక్షల 36 వేల 395 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని తెలిపారు. పరీక్ష హాల్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు రాకుండా చూసుకోవాలని అన్నారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర పోలీస్ సిబ్బందిని చెకింగ్ కోసం అందుబాటులో ఉంచాలని అన్నారు.

పరీక్ష నిర్వహించే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని అన్నారు. పరీక్ష వ్రాసే విద్యార్థులకు అవసరమైన త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, పరీక్ష కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, బెల్ ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎవరు ఫోన్ తీసుకొని రావద్దని అన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ షాపులు మూసి వేయాలని సూచించారు.

ఉదయం సెషన్ పరీక్ష కేంద్రాల గేటు 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 324 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 1.3 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా సెంటర్లు పెట్టామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు 2567 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, నాణ్యత ప్రమాణాలు పరిశీలించి 918 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేశామని అన్నారు.

కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలు ఏర్పాటు చేసి సిబ్బందికి శిక్షణ అందించామని అన్నారు. ధాన్యం రవాణాకు సంబంధించిన కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి కొనుగోలు చేసిన 24 గంటల్లోగా ధాన్యం తరలించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూలి గ్రూప్-3 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు తనిఖీ చేయాలని, అందుబాటులో ఉన్న పరికరాలు, ధాన్యం నాణ్యత, ధాన్యం రవాణా, వంటి వివిధ అంశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి సమస్య ఫిర్యాదు ఉన్న వెంటనే టోల్ ఫ్రీ నెం. 1077 కు ఫిర్యాదు చేయాలని, ఈ అంశాన్ని రైతులకు వివరించాలని అన్నారు. ఆంధ్ర బార్డర్ తో ఉన్న చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేయాలని అన్నారు. జిల్లాలోని పత్తి కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ డివిజన్ అధికారులు సందర్శించి మద్దతు ధర రైతులకు లభించేలా చూడాలని అన్నారు. తేమ చూడకుండా పత్తి కొనుగోలు జరుపవద్దని కలెక్టర్ తెలిపారు.

అర్బన్ ప్రాంతాలలో సర్వే ప్రక్రియ కొంత నెమ్మదిగా జరుగుతుందని, దీనిపై దృష్టి సారించి కొంత వేగం పెరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ వీడియో సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, టి.జి.సి.ఎస్.సి. జిల్లా మేనేజర్ జి.శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలిం, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, డిఎల్పీఓ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేకు అందరు సహకరించండి..

**సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో భాగంగా తమ ఇంటివద్ద కుటుంబ వివరాలు నమోదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి సర్వే చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పట్ల సామాజిక మధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలేవరు నమ్మొద్దని అన్నారు. విద్యావంతులు కూడ కొంతమంది సర్వేకు వ్యతిరేకంగా సామాజిక మధ్యమాల్లో మాట్లాడడం విచారకరమన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమన్యాయం చేయడానికే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో డబ్బులు ఉంటేనే పదవులా..?

**డబ్బు కట్టలతో చేరితేనే పదవులా..?**

- ఎన్ ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు దుడ్డు ప్రణయ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 13/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీలో డబ్బులు ఉన్నా వారికే పదవులు ఇస్తారా..? కష్టపడిన వారిని పక్కన పెట్టేస్తారా..? అని ఎన్ ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు దుడ్డు ప్రణయ్ ప్రశ్నించారు. పార్టీ జెండా మోసిన తన లాంటి వారిపై కేసులు, పార్టీలో డబ్బు కట్టలతో చేరిన వారికి పదవులా అంటూ ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నార్సింగి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సంబంధించిన సమావేశాన్ని గత రెండు నెలల క్రితమే కాంగ్రెస్ మండల పార్టీ ప్రెసిడెంట్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందన్నారు. తమకు ఈ సమావేశం గురించి సమాచారం లేకున్నా హాజరయ్యేందుకు వెళ్లిన తనను,ఓ మైనార్టీ సోదరిని, మరికొంత మంది కార్యకర్తలను బలవంతంగా బయటకు పంపివేశారని తెలిపారు. ఈ సమావేశం కేవలం కౌన్సిలర్లకు, పార్టీ ప్రధాన నాయకులకు సంబంధించిన సమావేశమంటూ తమను గెంటేశారని వివరించారు. వాళ్లే నిర్ణయాలు తీసుకుని చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను పార్టీ కండువా కప్పుకొని వారికి, పార్టీకి పనిచేయని వారికి, పదవులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీకి జెండా మోసిన వాళ్లకు కాకుండా సొంత అనుచరులకు పదవులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంపై త్వరలోనే అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. పదవులు రావాలంటే మీ దగ్గర లక్షలు ఉన్నాయా అని ప్రశ్నించారు. పదవులు ఊరికేనే రావు డబ్బులు పెడితేనే పదవులు వస్తాయని, రూ.50 లక్షలు నీ దగ్గర ఉన్నాయా అని ప్రశ్నించారు. తానొక దళితుడినని తనను దూరం పెట్టేశారన్నారు. నార్సింగి గ్రామంలో మైనార్టీలు, దళితులు చాలామంది ఉన్నారని, కానీ ఎవరికి న్యాయం జరగలేదన్నారు. డబ్బు ఉంటేనే పదవులు వస్తాయా.. జెండా మోసిన వారికి కష్టపడ్డ వారికి పదవులు రావా అని ప్రశ్నించారు. ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు.

## రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ ను కలిసిన నార్సింగి మార్కెట్ కమిటీ సభ్యులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 13/ అక్షరం న్యూస్ : నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, డైరెక్టర్లుగా లక్ష్మీ శ్రీ, తలారి ప్రేమ్ తమదైన ముద్ర వేయాలని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. గండిపేట్ మండల నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. నార్సింగి మార్కెట్ కమిటీని నియమించడం సంతోషంగా ఉందన్నారు. సమర్థులకు ఈ పదవులను అధిష్టానం అప్పగించిందని, ఈ మేరకు నాయకుల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పని చేయాలని సూచించారు.

## గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి




అన్ని స్థాయిల అధికారులకు పరీక్షల నిర్వహణ పై శిక్షణ..

గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్...

ఖమ్మం /తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 27984 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు అదనపు కలెక్టర్ అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 13(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సతీష్ కూతురి అల్లం హర్షిత నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై హర్షిత ఆశీర్వదించిన పెద్దపల్లి డైనమిక్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ కార్యక్రమంలో నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ చీకట్ల మొండయ్య బోడ కుంటి చిన్నస్వామి గడిగొప్పుల సంతోష్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ మార్క రవి బాలసాని సతీష్ పలకల సాగర్ రెడ్డి సామ రాజేందర్ గట్టు సమ్మయ్య కాసారం ఐలయ్య డాక్టర్ భీష్మ చారి తోపాటు పలువురు పాల్గొన్నారు

## కులగణన సర్వేకు అందరు సహకరించండి..

**సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/13 నవంబర్/ అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో భాగంగా తమ ఇంటివద్ద కుటుంబ వివరాలు నమోదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి సర్వే చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పట్ల సామాజిక మధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలేవరు నమ్మొద్దని అన్నారు. విద్యావంతులు కూడ కొంతమంది సర్వేకు వ్యతిరేకంగా సామాజిక మధ్యమాల్లో మాట్లాడడం విచారకరమన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమన్యాయం చేయడానికే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## తలసేమియా నుంచి కోలుకొని పిల్లలు గొప్ప స్థాయికి ఎదగాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



సమాజంలో మన వంతు 10 మందికి సహాయం అందించాలి...

తలసేమియా చిన్నారులను కలిసిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 13( అక్షరంన్యూస్)

పిల్లలు బాగా చదువుకొంటూ, తలసేమియా వ్యాధి నుంచి కోలుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి, సమాజంలో పది మందికి సహాయం అందించాలని

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్, వైరా రోడ్డులోని రితన్య ఆసుపత్రిలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని, తలసేమియా పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి తమ కుటుంబంలో వచ్చిన బాధ ఇతరులకు రావద్దని గొప్ప ఆలోచన, మంచి మనస్సుతో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసిన ఫౌండర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ప్రయాణంలో అనేక మందికి సహాయం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయాలంటే మీడియా సహకారం చాలా అవసరమని అన్నారు. నొప్పిని తట్టుకునే శక్తి ఉన్న వారికే భగవంతుడు ఆ నొప్పి అందిస్తారని, పిల్లలు బాగా చదువుకొని తలసేమియా నుంచి కోలుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, డా. డి. నారాయణ మూర్తిలను ఆదర్శంగా తీసుకుంటూ సమాజంలో పది మందికి సహాయపడే విధంగా పిల్లలు ఎదగాలని కలెక్టర్ అన్నారు. పిల్లలు పెద్ద కలలు కనాలని వైద్యులు, కలెక్టర్, శాస్త్రవేత్తలు వంటి గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లలు జంక్ ఫుడ్, చాక్లెట్లు వంటివి తినడం తగ్గించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సదరం క్యాంప్ నుంచి సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న కలెక్టరేట్ కు వచ్చి తెలియజేయాలని, పరిష్కారానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని , తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ,లి 2009 లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించామని, ప్రతి నెలా 220 మంది పిల్లలకు అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. తలసేమియా వ్యాధి ఎలా వస్తుంది అనే అంశంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కళాశాలలు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా దాదాపు 7 వేల మందికి పైగా విద్యార్థులకు తలసేమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించామని అన్నారు. మా కుటుంబంలో ఒక చిన్న పిల్లవాడిని తలసేమియా వ్యాధితో కోల్పోయామని, ఇతరులకు ఆ బాధ కలగవద్దనే ఉద్దేశ్యంతో ఈ సంస్థ ఏర్పాటు చేశామని అన్నారు. మరో స్వచ్ఛంద సంస్థతో సమన్వయం చేసుకుంటూ 12 మంది పిల్లలకు బోన్ మారో ఆపరేషన్లు చేయించామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ విజయం సాధించడంలో మీడియా మంచి సహకారం అందించిందని అన్నారు. లిడా. నారాయణ మూర్తి మాట్లాడుతూ,లి సంకల్ప స్వచ్ఛంద సంస్థకు కలెక్టర్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్న పిల్లలకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 5 ప్రకారం సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రావడం లేదని దీనిని పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్న ఫౌండర్ అనిత, పావనిలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. మాధవరావు, సభ్యులు రవి చందర్, పావని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన..కల్లూరు ఏసీపీ రఘు



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

కల్లూరు ఏసీపీ రఘు కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లయ్య బంజారా గ్రామం మరియు వియం.బంజారా సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులుదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. సత్తుపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యాగారిపెట్ లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ సందర్శించారు.

## ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి గుడ్ న్యూస్..



ప్రజావాణి కార్యక్రమంలో పొంగులేటి

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఎలాంటి పైరవీలు అక్కర్లేకుండానే పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామన్నారు. బుధవారం గాంధీ భవన్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన..ధరణిని అడ్డం పెట్టుకుని గత పాలకులు అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ధరణి సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని, అనేక ప్రభుత్వ స్థలాలను గత పాలకులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. వాటన్నింటిని తిరిగి రికవరీ చేసి పేదలకు అందజేస్తామన్నారు. ధరణి అక్రమాలపై స్పెషల్ ఫోకస్ పెట్టామన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని చెప్పారు. దేశానికి రోల్ మోడల్ గా ఆర్వోఆర్ చట్టం ఉండబోతున్నదన్నారు. ఈ కొత్త చట్టంపై అసెంబ్లీలో వివరాలు వెల్లడిస్తామని, ప్రతిపక్ష నేతలు సలహాలు కూడా కొత్త చట్టంలో తీసుకుంటామన్నారు.

**డిసెంబర్ నాటికి రుణమాఫీ:..**

కేవలం 27 రోజుల్లో రూ. 18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేశామని ఇంకా 13 వేల కోట్ల రుణమాఫీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఎలాంటి తొండి ఆట ఆడేది లేదన్నారు. ఈ డిసెంబర్ లోపే అర్హులైన రైతులకు రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయబోతున్నామన్నారు. త్వరలోనే రైతుభరోసా కూడా వేస్తామన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవం అని ఇందులో ఎలాంటి దాపరికం లేదన్నారు. ప్రతిపక్షం ఎన్ని కవ్వింపు చర్యలు చేసినా ప్రజలు ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ధాన్యం సేకరణ విషయంలో ఇవాళ ఉదయమే సీఎం రేవంత్ రెడ్డి ఇన్ చార్జి మంత్రులతో మాట్లాడారరని చెప్పారు. చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొంటుందని ప్రతిపక్షాలు ధర్నాలు, నిరహార దీక్షలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న ఘటనలు జరిగితే వాటిని పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. సన్న ధాన్యం కు 500 బోనస్ ఇస్తామన్నారు. అధికారంలో ఉండగా రైతులను జైల్లో పెట్టిన బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్షంలోకి రాగానే పచ్చ కండువాలతో రైతుల వద్దకు వస్తున్నారని ఎద్దేవా చేశారు

## తెలంగాణ నూతన ఆర్ఓఆర్ చట్టం దేశానికే రోల్ మోడల్: మంత్రి పొంగులేటి..

వారికే రూ.5లక్షలు ఇస్తాం..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

తెలంగాణ పేద ప్రజలకు 24 లక్షల ఇళ్లు కట్టిస్తామని మేము చెప్పాం. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది. లబ్ధిదారులు నాలుగు వందల చదరపు అడుగుల ఇల్లు కట్టుకోవాల్సి ఉంటుంది. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుంది. విడతల వారీగా రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తాం. ఇంటిని మహిళా యజమాని పేరిట ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యం. అసెంబ్లీ సాక్షిగా దేశానికే రోల్ మోడల్గా ఉండే కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకువస్తాం. ధరణినీ విదేశీ సంస్థలకు బీఆర్ఎస్ తాకట్టు పెట్టింది. దానిని నెల కిందటే విడిపించాం. త్వరలో ఉద్యోగాల నియామకాలకు ఇచ్చిన మాట ప్రకారం భర్తీ చేస్తాం.

## ఆలయం అభివృద్ధి చేయాలని పలువురు నాయకులు



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 13(అక్షరం న్యూస్) ఓదెల మండలానికి శుభకార్యాలకు వచ్చిన పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణను మల్లికార్జున స్వామి ఆలయాన్ని ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి చేయాలని అదేవిధంగా అదేవిధంగా సింగరేణి సంస్థ ద్వారా ఆలయంలో సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఆలయానికి వచ్చే భక్తులకు మరుగుదొడ్లు లేక భక్తులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని భక్తుల మనోభావాలను అర్థం చేసుకొని సింగరేణి ఏ సమయంలో మాట్లాడి సింగరేణి ప్రత్యేక నిధులతో ఆలయంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తప్పకుండా ఆలయ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అదేవిధంగా సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి నిర్మాణం చేపట్టే విధంగా సాయిచక్ర కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్ బోడ కుంటి చిన్నస్వామి చీకట్ల మొండయ్య పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609